VISALAANDHRA Phone 5301 ★ దయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రికి 12 పైసలు, ఆదివారం వంచికి 15 పైసలు

	ఏజెంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

సంపుటి 19 సంచిక 236] విజయవాడ 18—11—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

మహారాష్ట్ర శాసనసభ వాయిదా

శ్రీ చెరియన్ మృతికి సంతాప సూచకంగా

నాగపూర్, నవంబర్ 17

మహారాష్ట్ర శాసనసభ నేడు ప్రారంభమైన వెంటనే తిరిగి రేపటికి వాయిదాపడింది.

మహారాష్ట్ర గవర్నర్ శ్రీ పి. వి. చెరియన్ మృతికి సంతాపం తెలియజేస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభ రేపటికి వాయిదాపడింది.

ఇందిరాగాంధీ ప్రభుత్వానికి మెజారిటీ లేదన్న వాదనలత్రోసివేత

పార్లమెంటు ఉభయ సభలలో సభాధ్యక్షుల రూలింగ్; ఉద్రిక్త వాతావరణంలో శీతాకాల సమావేశాలు ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 17

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వానవున్న కేంద్ర ప్రభుత్వానికి మెజారిటీ సభ్యుల తోడ్పాటు లేదని, పదవిలోవుండే అర్హతలేదని మితవాద పక్ష సభ్యులు చేసిన వాదనలు పార్లమెంటు ఉభయ సభలలో నేడు త్రోసివేయబడినాయి.

పార్లమెంటు శీతాకాల సమావేశం ఉద్రిక్త వాతావరణంలో ప్రారంభం అయింది. కాంగ్రెసు సిండికేటు గ్రూపు నాయకులు ప్రతిపక్ష స్థానాలలో కూర్చున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వానగల ప్రభుత్వానికి మెజారిటీవుందా? లేదా? ఆమె కాంగ్రెసు ప్రాతినిధ్యం వహిస్తున్నదా? లేదా? అన్న విషయాన్ని నిశ్చయించడానికి అధికారంగల వ్యక్తిని నేనుకాను. ఆ విషయాన్ని సభమాత్రమే తేల్చాలి అని లోక్‌సభ స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ నేడు సభలో చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధిని కాంగ్రెసు నుండి కార్యవర్గం బహిష్కరించిన తరువాత 60 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు డాక్టర్ రాంసుభగ్‌సింగ్‌ను నాయకునిగా ఎన్నుకున్న తరువాత అధికారంలో కొనసాగడానికి ప్రధానికి గల అధికార మేమిటని శ్రీ వాజ్‌పాయ్ (జనసంఘ్), శ్రీ రంగా (స్వతంత్ర) పాయింట్ ఆఫ్ ఆర్డర్లు లేవనెత్తగా స్పీకర్ పై విధంగా రూలింగు ఇచ్చారు.

ప్రశ్నోత్తరాల ప్రారంభానికి ముందుగా సభలో గందరగోళం వ్యాపించింది. ఈ గందరగోళం మధ్య శ్రీ వాజ్‌పాయ్ స్పీకర్ అనుమతితో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. ఈ వివాదానికి వామపక్ష ప్రతిపక్ష సభ్యులు అత్యంతరం చెప్పారు.

శ్రీ వాజ్‌పాయ్ ఏమి చెప్పదలచుకున్నారో ప్రశ్నోత్తరం వినవలసిందిగా స్పీకర్ సభ్యులను కోరారు.

ఏ పార్టీ ప్రభుత్వాన్ని సమర్థిస్తుంది తమ ప్రశ్నలు అడుగుకున్నారో, తాను తెలుసుకోగోరుతున్నానని శ్రీ వాజ్‌పాయ్ చెప్పారు.

పార్లమెంటరీ వ్యవస్థలో ప్రభుత్వం పార్టీ వ్యవస్థపై ఆధారపడివుంది. 1967 ఎన్నికలలో కాంగ్రెసుకు మెజారిటీవచ్చింది. శ్రీమతి ఇందిరాగాంధిని తమ నాయకునిగా ఆ పార్టీ వారు ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆపార్టీ అధికారం బహిష్కరించింది. నేడు ఆమెను మైనారిటీలోని 60 మంది సభ్యులు మరో నాయకుని ఎన్నుకున్నారు అని శ్రీ వాజ్‌పాయ్ చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి అసలు అసమ్మతి యిక కాంగ్రెసు పార్టీకి ప్రాతినిధ్యం వహించరని కాంగ్రెసు అధ్యక్షుడు రాష్ట్రపతికి, మీకు తెలియజేసినప్పుడు, ఏ పిలుపో, ఏ అధికారంతో శ్రీమతి గాంధీని అధికారపార్టీగా గుర్తించాలని శ్రీ రంగా స్పీకరును ప్రశ్నించారు.

ప్రధాని పక్షమూ అలాంటిదే. సిండికేట్ అనుయాయుల హర్షధ్వానాల మధ్య శ్రీరంగా మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ "నాయకుడు" (రాంసుభగ్‌సింగ్) తన ప్రక్కన కూర్చొని ఉన్నారని చెప్పారు.

నిబంధనల ననుసరించి సభ్యులు తమ ప్రశ్నలను ప్రభుత్వాన్ని అడుగవచ్చునని న్యాయ మంత్రి శ్రీ గోవిందమీనన్ చెప్పారు.

కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఎవరు? అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు తాను జవాబు చెప్పదలచలేదన్నారు. కాంగ్రెసుపార్టికి దాని స్వంత నిబంధనావళి వుంది అని శ్రీ మీనన్ అరగాలి ప్రధాని పక్షమూ హర్షధ్వానాలు చేశారు.

బయటపడిపోతున్నదన్నదానితో మాకు సంబంధంలేదు. పార్టీ నిబంధనావళి ప్రకారం మేము నడిచేస్తాం అని ఆయన చెప్పారు.

శ్రీమతి గాంధి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలినే కొనసాగుతున్నారు అని శ్రీమీనన్ ప్రకటించారు.

నిబంధనావళిగురించి శ్రీ మీనన్‌కు ఏమీ తెలియదని ఈ సమయంలో డాక్టర్ రాంసుభగ్‌సింగ్ అన్నారు.

స్పీకర్ కలుగజేసుకొని, సభాధ్యక్షునిగా సభానిబంధనలను మీ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వానికి పరిపాలన అర్హత లేదని మీరు వాదిస్తే (దానిని తొలగించడానికి) అనేక మార్గాలు సూచించబడినవి అని చెప్పారు.

అవిశ్వాస తీర్మానానికూడా నోటీసివ్వబడివున్నదన్నారు. తను స్పీకర్‌గా ప్రభుత్వ గుర్తింపును తిరస్కరించడం సరియైన సాంప్రదాయమా కాదా అని సభ్యులు ప్రశ్నించారు. ఈ సమస్యను తేల్చవలసింది సభ్యులేనని స్పీకర్ ధిల్లాన్ చెప్పారు.

సమస్యను సభ మాత్రమే తేల్చవలసి వుంటుంది అని ఆశ్చర్యం ప్రకటించారు.

నేను ఉదయం సభ ప్రారంభం కాగానే వివిధ అంశాలపై పాయింట్ ఆఫ్ ఆర్డర్లు లేవనెత్తడానికి సభ్యులు ప్రయత్నించారు. "రాబర్ విషయం ఏమిటి" అని ఒక సభ్యుడు అన్నారు. మరికొంత సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్లు ఆ సభలో అలాంటి మధ్య వినిపించ లేదు.

ప్రశాంతంగా వుండవలసిందిగా స్పీకర్ విజ్ఞప్తి చేశారు. గత సమావేశం తరువాత మరణించిన బడుగు ప్రస్తుత మాజీ పార్లమెంటు సభ్యులకు సంతాప తీర్మానాలను సభ ఆమోదించింది.

సిండికేట్ వర్గ కాంగ్రెస్ గ్రూపు నాయకుడు డాక్టర్ రాంసుభగ్‌సింగ్ ప్రతిపక్ష నాయకుని స్థానంలో కూర్చున్నారు.

శ్రీ మురార్జీదేశాయ్ ఎస్. కె. పాటిల్ అధికారపక్ష బెంచీల రెండవ వరుసలో ముందు రెండు కుర్చీలలో కూర్చున్నారు. వారి వెనుక ఆరోగ్యశాఖ స్టేట్‌మంత్రి శ్రీ చంద్రశేఖర్, డిప్యూటీమంత్రి శ్రీ పసీ కురేషీ వున్నారు.

సంతాప తీర్మానాలపై ప్రధానమంత్రి ప్రసంగించిన తరువాత డాక్టర్ రాం సుభగ్ సింగ్‌ను ప్రసంగించవలసిందిగా స్పీకర్ కోరడంతో కమ్యూనిస్టు సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు.

ప్రధానమంత్రి ప్రసంగించడానికి లేచి నప్పుడే జనసంఘ నాయకులు శ్రీ వాజ్‌పాయ్ అభ్యంతరం తెలుపుతూ పాయింట్ ఆఫ్ ఆర్డర్లు లేవనెత్తారు.

తారకేశ్వరీసిన్హా కేసు సభాహక్కుల కమిటీకి నివేదన

న్యూఢిల్లీ, నవంబరు 17

నవంబరు 13 న పార్లమెంటు భవనం వెలుపల పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి తారకేశ్వరీసిన్హా చేయబడుతున్నారన్న విషయంపై జరగవలసిన సభ్యుడు శ్రీ చంద్ర గోయల్ తీసుకవచ్చిన తీర్మానాన్ని సభ హక్కుల కమిటీకి స్పీకరు నివేదించారు.

శ్రీ వాన్లా రాజీనామా

న్యూఢిల్లీ, నవంబరు 17

శ్రీ ఎం. సి. వాన్లా నేడు తమ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

హెల్సింకీలో అమెరికా-సోవియట్ చర్చలు

మిస్సైలీల పోటీని నివారించేందుకు

హెల్సింకీ, నవంబరు 17

మిస్సైలీల ఉత్పత్తిలో పోటీని అరికట్టడానికి నేడిక్కడ అమెరికా - సోవియట్ కీలక అణుబాంబు పరిమితి చర్చలను ప్రారంభించాయి.

ఈ చర్చలను ఫిన్లండు విదేశాంగమంత్రి ఆంటీ కార్జాలైనెన్ ప్రారంభించారు.

కీలక ఆయుధాల సమస్యను సమావేశస్థలాలకు తీసుకరావడానికి గత 24 సంవత్సరాలుగా ప్రయత్నాలు జరిగిన ఫలితంగా ఈ చర్చలు జరుగుతున్నాయి.

నిరాయుధీకరణ సమస్యపై ప్రపంచ శాంతి ప్రాధాన్యత దృష్ట్యా ఈ సమావేశం చారిత్రాత్మక సంఘటనగా అవిర్భవిస్తుంది.

పూర్తి నిరాయుధీకరణ అవకాశాలను కనుగొనే ప్రాథమిక లక్ష్యంతో హెల్సింకీ సమావేశం ప్రారంభమైంది

—— పార్లమెంటు విశేషాలు ——

న్యూఢిల్లీ, నవంబరు 17

శ్రీమతి వైలెట్ ఆల్వా నేడు రాజ్యసభలో అధికారపక్షంలో కూర్చున్నారు.

రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా 9 సంవత్సరాల పాటు పనిచేసిన శ్రీమతి ఆల్వా నిన్న తన పదవికి రాజీనామా చేసిన సంగతి పాఠకులకు విదితమే.

శ్రీమతి వల్లభ్‌భాయ్ పటేల్ ఖాళీచేసిన స్థానంలో ఆరోగ్యమంత్రి శ్రీ కె. కె. షా వెళ్ళి కూర్చున్నారు. శ్రీ షా రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ షా అధికారపక్షంలో, తన పూర్వపు సహచరులతో కూర్చుని వున్నారు.

11 గంటలకు సభ ప్రారంభమవుతుందనగా, ఉభయ పక్షాల కాంగ్రెసు సభ్యులు ఒకరినొకరు పలకరించుకున్నారు.

'ఈ రోజు బాగా జరుగుతుందా' అని కొందరు ప్రతిపక్ష సభ్యులు వ్యాఖ్యానించారు.

సిండికేట్ మద్దతు చెందిన పార్లమెంటు సభ్యులు, ప్రతిపక్ష బెంచీల దగ్గరకు వెళ్ళి, కూర్చోడానికి చోటు లేక, అందరూ నేల మీద పరికిలా బడ్డారు.

రాజ్యసభలో

సిండికేట్ వర్గానికి సీట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, నవంబరు 17

రాజ్యసభలో శ్రీ యస్. యన్. మిశ్రా నాయకత్వాన ఉన్న సిండికేటువర్గం సభ్యులు 36 మందికి ప్రత్యేక బ్లాకులో సీట్లు ఏర్పాటు చేస్తున్నామని సభాధ్యక్షులు శ్రీ జి. యస్.

(మిగతా 2 వ పేజీలో)

రాబర్ సమస్యపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 17

ముస్లిం రాజ్యాలను రాజకీయ ఉద్దేశ్యంతో ప్రకటించిన రాబర్ మహాసభలోపాల్గొనాలని భారత్ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని నేడు లోక్‌సభలో ఇండిపెండెంటు సభ్యులు శ్రీ ఆచార్యకృపలాని తీవ్రంగా విమర్శించారు.

రాబర్ సమస్యపై దుర్బలకరణ తీర్మానం సాయంత్రం ప్రారంభమైంది

ఈ దర్శ్య చేయబడ్డారు మిస్టరీలేదు అయిన అన్నారు

రాబర్ కేంద్రప్రభుత్వం కాదు అన్నదానిలో నేనే నిర్ణయాన్ని గౌరవిస్తాను కాని తన్నిన నడిచిన కిలోమీటర్ ఉద్యమంలో ప్రధానిగారు చెప్పడాన్ని ఆయన విమర్శించారు.

స్వతంత్రవార్టీ సభ్యుడు శ్రీ పిలూమోడీ ప్రతిపాదించిన వాయిదా తీర్మానం పై ప్రసంగిస్తూ శ్రీ కృపలానీ ప్రధానంగా అన్నారు

గాంధీజీతో ప్రధాని ఆమె వ్యక్తిత్వాన్ని పోల్చుకొనడం వలన దేశం యే విధంగా పరిపాలింపబడుతున్నదీ దేశం చేస్తుంది, ప్రతిష్టను ఎలా పెంచుతుందో అర్థమవుతుందని అన్నారు.

రాబర్ కరణ భారత విదేశాంగ విధానం వైఫల్యం చెందిందని ప్రభుత్వాన్ని అభిశంసించాలని శ్రీ మోడీ తన వాయిదా తీర్మానంలో పేర్కొన్నారు.

రాబర్ సమావేశానికి భారత్ పాల్గొనడం దుకు తన లేఖ ఇవ్వడం వ్యతిరేకత ముస్లిందేశాలకు లేదా అరబ్‌లీగ్‌కు వర్తించదు. మా తగాదా మా ప్రజలతోనే. అవిభక్తమైన వర్గాలు అడ్డగించడం న్యాయ సమ్మతం కాదు అని శ్రీకృపలానీ అన్నారు.

రాబర్ సమావేశ ఉద్దేశ్యమేమిటో సమావేశ నిర్వాహకులు మొదటినుండీ స్పష్టంగానే చెబుతున్నారని ఆయన తెలిపారు.

మతోన్మాదం

నేపాల్‌లో జరిగే ప్రపంచ హిందూ మహాసభకు భారతదేశం అధికారప్రతినిధులనాన్ని పంపుతుందా? అని శ్రీ కృపలానీ తన మతోన్మాదాన్ని బయటపెట్టుకున్నారు.

మతోన్మాదం తలకెక్కిన జనసంఘం, ఇతర అధిదృష్టి నిరోధక సభ్యులు 'లేదు, లేదు, అని అరిచారు.

తాలివార్తలు

న్యూఢిల్లీ నవంబరు 17

రాబర్ సభలో పాల్గొనుట ద్వారా భారత ప్రభుత్వం తన విదేశాంగ విధానంలో వైఫల్యం చెందిందని, అందుకు ప్రభుత్వాన్ని అభిశంసించాలని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పీలూమోడి ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని చర్చకు తీసుకొనేందుకు నేడులోక్‌సభఅనుమతిలభించింది.

తుది క్షణంలో అభ్యోన్నాన్ని అంగీకరించి రాబర్‌లో అనవసరమైన అవమానాన్ని పొందటం ద్వారా భారత్ విదేశాంగ విధానం వైఫల్యం చెందింది. దానిని తప్పించేందుకు సభ వాయిదా తీర్మానాలని శ్రీ పీలూమోడి కోరారు.

ఈ తీర్మానాన్ని స్వతంత్రపార్టీ, జనసంఘ సభ్యులతోపాటు, డాక్టరు రాంసుభగ్ సింగు, మురార్జీదేశాయ్ తదితర సిండికేట్ సభ్యులు బలపరిచారు. ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులొకరు సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులొకరూ బలపరిచారు.

ఉపన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓటమి

మహారాష్ట్రలో

నాగపూర్, నవంబరు 17

మహారాష్ట్రలోని ఆకోలా జిల్లాలో అంధోరా శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపన్నికలో కాంగ్రెసు అభ్యర్థి పరాజయం పొందారు.

ప్రతిపక్షపార్టీలు బలపరిచిన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ తిర్పే 4 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందారు.

ఈ ఉపన్నికల నిన్న జరిగింది.

పార్లమెంటు ముందు కోలాహలం

న్యూఢిల్లీ, నవంబరు 17

ఇంకా కొంచం సేపట్లో లోక్‌సభ సమావేశం ప్రారంభమవుతుందనగా అందరిలోను ఆతృత ప్రారంభమైంది.

ఎప్పుడో పూర్తిగా నిండిపోయిన ప్రేక్షకుల గ్యాలరీలోకి ఇంకా అనేక వేల మంది రావడానికి ప్రయత్నిస్తున్నారు. పార్లమెంటు భవనం జనంతో కిటకిట లాడుతూ వుంది. ప్రధాన ద్వారాలు మూసివేశారు.

జనంతో క్రిక్కిరిసి పోయిన ప్రేక్షకుల గ్యాలరీలో ఇంకా ఎవ్వరూ రాకుండా ప్రధాన ద్వారాలు మూసివేయక తప్పలేదు. అందు చేత పార్లమెంటు సభ్యులు అనేక మంది ప్రధాన ద్వారాలనుండా రావలసి వచ్చింది. ఎక్కడా కదలికలు, మాట్లాడుకోవడం గ్యాలరీలు ఇసుకవేస్తే రాలనంతగా నిండిపోయాయి.

నిండికేట్ మరికొంత పార్లమెంటు సభ్యులతో కలసి వస్తూనే డాక్టర్ రాం సుభగ్ సింగ్, మురార్జీదేశాయ్ తదితర సిండికేట్ సభ్యులు బలపరిచారు. ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులొకరూ బలపరిచారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్ రామ్, డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్‌తో ఏర్పాటైన మాట్లాడుతూ కనిపించారు.

అనేకమంది పార్లమెంటు సభ్యులు రామ్ సుభగ్‌సింగ్‌తో కరచాలనం చేశారు. శ్రీ ఎస్. కె. పాటిల్, మామూలుగా కూర్చునే స్థానంలో కూర్చుని వున్నారు. శ్రీ దేశాయ్ కూడా తన స్థానంలోనే కూర్చొని వున్నారు.

కాని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు

[మిగతా 2 వ పేజీలో]



విచ్ఛిన్న దోరణుల ప్రమాదం; రాష్ట్రపతి హెచ్చరిక

బెంగుళూరు, నవంబర్ 18

విచ్ఛిన్నకర దోరణులు, ప్రాంతీయ దోరణులు జాతీయ ఐక్యతకు ప్రమాదం తెచ్చిపెడుతున్నాయనీ, జాతీయ సమైక్యతా సంఘ భావాలను పెంపొందించడానికి సత్వరమంగా ఆలోచించాలంటూ తమ శక్తి వంచనలేకుండా పనిచేయడం కర్తవ్యమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేతిక్కుడ నిలువు యిచ్చాడు.

భారతీయ కేంద్ర భవన్ బెంగుళూరు శాఖ్యాన్ని ఆయన ప్రారంభించాడు.

మనదేశాభివృద్ధికాలాన్ని సమగ్రతను, ఐక్యతను రక్షించుకోవడానికి మనంముందుకు రాకపోతే, యింకా లోతుగా పాతుకొని ఈ విచ్ఛిన్నకర దోరణులు బలపడి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగించగలవని అన్నాడు.

మన మతరహిత లౌకికవ్యవస్థ, ప్రజాస్వామ్యం సుస్థిరమైన పురోగమిస్తే నిలబడడానికి వీలుగా సమాజాన్ని మరింత ప్రగతిశీలంగానూ, సమానత్వ సాధన మార్గంలోనూ ముందుకు తీసుకపోవడానికి ప్రజలు గణనీయమైన పాత్రవహించాలని అన్నాడు.

సెమినార్ స్కూళ్ళ అమలుకు టీచర్ల దీర్ఘకాలిక సమ్మె

శ్రీ అయ్యర్ ప్రభృతుల ప్రకటన

హైదరాబాదు, నవంబరు 17

కొఠారీకమీషన్ సెమినార్ పేరు స్కూళ్ళను పాడించేందుకు ఉద్భవించిన కార్యక్రమాన్ని రాష్ట్ర టీచర్ల యూనియన్, తెలంగాణా ఎయిడెడ్, ప్రైవేటు స్కూళ్ళ టీచర్స్ గిల్డు ప్రకటించింది.

డిసెంబరు మధ్యకాలంనుండి టీచర్లు నిరవధికంగా సమ్మె చేస్తారని ఉపాధ్యాయ నాయకులు శ్రీయుతులు రామబ్రహ్మం, కె. వి. అయ్యర్ తెలియజేశారు.

సమ్మె ప్రారంభానికి ముందుగా ఈ నెల 24 నుండి 30 తేదీవరకు "ప్రజామద్దతు వారంగా"గా పాటిస్తారు.

నవంబరు 25 న జంటనగరాల్లోని టీచర్లు రాజభవన్‌కు, జిల్లాల్లోని టీచర్లు కలెక్టరు కార్యాలయాలకు ప్రదర్శనగా వెళ్ళుతారు. ఇది మౌనప్రదర్శనగా వుంటుంది. తమ కోర్కెలను తెలిపే మెమొరాండాన్ని వారు ప్రభుత్వానికి, కలెక్టర్లకు సమర్పిస్తారు.

టీచర్లకు ఎంత అన్యాయం జరిగిందో యింకా ప్రభుత్వం అర్థంచేసుకోకపోవటం విచారకరమని వారు అన్నారు.

టీచర్లకు ఇంకా ఆలస్యం కలుగకుండా రాష్ట్రప్రభుత్వం సదస్సు సిఫారసు చేసిన వేతన స్కేళ్ళు అమలు పరుస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలని వారు తెలిపారు.

ఈ ప్రకటన ద్వారా ముందు రాబోయే శ్రీవసంతపంచమి నివారింప బడుతాయనీ లేకపోతే టీర్ఘకాలిక సమ్మెను ప్రారంభించ వలసివస్తుందని వారు అన్నారు.

హాలెండ్‌కు భారత్ సైకిళ్ళు

హిందుస్తాన్ స్టీల్ ప్రొడక్ట్స్ సంస్థ అంగీకారం

హైదరాబాద్, నవంబర్ 17

1971 నాటికి హాలెండ్‌కు 40 లక్షల డాలర్ల విలువచేసే సైకిళ్ళను సరఫరాచేయడానికి ఢిల్లీలోని హిందుస్తాన్ స్టీల్(ప్రొడక్ట్స్) సంస్థ అంగీకరించింది.

హైదరాబాద్‌లోని హిందుస్తాన్ స్టీల్ (ప్రొడక్ట్సు) సంస్థ ప్రాంచిద్వారా ఈ సరఫరా జరుగుతుంది.

అమెస్టర్‌డామ్‌కు చెందిన హోర్కెస్ సైకిల్ కంపెనీ అధ్యక్షుడు ఎ. విహాండ్‌కు స్టీల్ ప్రొడక్ట్స్ సంస్థ హామీ ఇచ్చింది. విహాండ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోనే వున్నాడు.

ఈ నెల 16 వ తేదీన హిందుస్తాన్ స్టీల్ (ప్రొడక్ట్స్) మేనేజింగ్ పార్టనర్ శ్రీ ఎ. జైన్ పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ సనత్‌నగర్‌లో సైకిల్ తయారు అయ్యేయ్యే ఫ్యాక్టరీ వుందని. హాలెండ్ కోసం విధంగా సైకిళ్ళను సరఫరా చేయడానికి జాయింట్ సనత్‌నగర్‌లో దు. 60 లక్షల వ్యయంతో మరో ఫ్యాక్టరీ వచ్చే ఏడు తెరుస్తామని అయన తెలియజేశారు.

భారతదేశంలోవున్న సైకిళ్‌కన్నా అతి తేలికగావుండే తమ దేశ సైకిళ్‌ను పంపిస్తానని విహాండ్ పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

గుజరాత్ కల్లోలాలపై చర్చకు సుముఖత

శ్రీ చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 17

హోమ్ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో ఒక సానుభూతి తీర్మానికి సమాధాన మిస్తూ ఇటీవల గుజరాత్‌లో జరిగిన మత కల్లోలాల పై చర్చించడానికి ప్రభుత్వం సుముఖంగానే వుందని తెలియ జేశారు.

నేడు పార్లమెంటు సమావేశం ప్రారంభమైన తరువాత మహాసభల్లో గందరగోళం వ్యాపించింది. ప్రశ్నలకు సమాధాన మివ్వడానికి అధికార పక్షం మంత్రి ఎవరో ఒకరు లేచి నిలబడుతూనే వున్నారు. ప్రతిపక్షంనుంచి కేకలు వినిపించాయి.

సానుభూతి తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన వారిలో ఒకరైన శ్రీ మధులిమాయే మాట్లాడుతూ ఇటీవలి గుజరాత్ మత కల్లోలాలపై న్యాయ విచారణ జరగాలని, విచారణ సంతంలో ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు వుండాలని డిమాండ్ చేశారు.

గుజరాత్‌లో ఇన్ని గొడవలు జరిగిన రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయకపోవడానికి కారణం ప్రధాని, శ్రీ హితేంద్రదేశాయ్‌నుంచి మద్దతు ఆశించడం వలనేనా అన్న విషయం తెలుసుకో గోడుతున్నానన్నారు.

శ్రీ చావన్ సమాధానమిస్తూ శ్రీ మిమాయే అడిగిన ప్రశ్నలో అనేక విషయాలు ముడి పడివున్నాయన్నారు.

ఇటీవల అహమ్మదాబాద్‌లో తలెత్తిన మత కల్లోలాల కారణంగా గుజరాత్ ప్రభుత్వాన్ని రాజీనామా చేయమని అడిగే ఉద్దేశ్యం కేంద్రానికేమీ లేదని శ్రీ చావన్ తెలియజేశారు.

మధులిమాయే ప్రవేశ పెట్టినసానుభూతి తీర్మానంపై తర్జనభర్జనగుతుండగామధ్యలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎన్. సి. దేశాయ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చావన్ పై విధంగా అన్నారు.

గుజరాత్‌లో కొంతవరకూ శాంతి భద్రతలు కొరవడ్డాయన్న విషయాన్ని శ్రీ చావన్ అంగీకరించాడు.

మతకల్లోలాలపై న్యాయవిచారణ కమిటీ చేసిన సిఫార్సులను గుజరాత్ ప్రభుత్వం అంగీకరిస్తుందన్న ఆశాభావాన్ని శ్రీ చావన్ వ్యక్తపరిచాడు.

గుజరాత్ మతకల్లోలాలో విదేశీయుల హస్తం వుందన్న విషయంపై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ఇతరులు అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధాన మిస్తూ, ఇవన్నీ ప్రశ్న ఉత్పన్నాలే, అని అన్నారు.

వీటిపై ఎవరిదగ్గరైనా, ఏమైనా సమాచారం వుంటే దేశ ప్రయోజనాల దృష్ట్యా ఆ సమాచారాన్ని విచారణసంఘానికి అందజేయాలని శ్రీ చావన్ కోరారు.

డిప్యూటీ వ్యాయాకమంత్రి శ్రీ యూసఫ్ పటేల్‌ను బర్తరఫ్ చేయాలన్న జనసంఘ సభ్యుల డిమాండ్‌ను శ్రీ చావన్ త్రోసి పుచ్చాడు.

దుర్గ్ ఉపఎన్నికల్లో బలాబలాలు

కాంగ్రెస్‌లోని రెండువర్గాల మధ్య ప్రదర్శన

భోపాల్, నవంబర్ 16

కాంగ్రెస్‌పార్టీ చీలిపోవటం వల్ల అయినందువల్ల దుర్గ్‌నుండి లోక్‌సభకు జరిగే ఉపఎన్నికకు శ్రీ చావన్ తమ స్కర్ పేరును కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు సిఫారసు చేయాలనుకోలేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్గాలవారు నేడు యిక్కడ వెల్లడించారు.

శ్రీ నిజలింగప్పయితా ఏపరిస్థితైనా అభ్యర్థిగా నియమిస్తే కాంగ్రెస్‌లోని రెండు ప్రత్యర్థివర్గాలు తమ వివాదాన్ని లోపల ఎన్నికల కమిషన్ ముందుకు తీసుకువెళ్ళుతాయి. తరువాత పోటాపోటీ ఎన్నికల రంగానికి విస్తృతమౌతుంది.

రామ్‌సుభాగ్ ఏ పార్టీ నాయకుడు?

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుల అభ్యంతరం

న్యూఢిల్లీ, నవంబరు 17

మరణించిన సభ్యులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రధాని శ్రీమతి గాంధీ ప్రసంగించిన అనంతరం సిండికేట్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్‌కు స్పీకర్ అనుమతివ్వగా శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ ఏ పార్టీకిచెందిన వారో తమకు తెలియదనీ ఆయనకు ప్రతిపక్షనాయకునిస్థానం ఎందుకుయిచ్చారని శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రశ్నించాడు.

శ్రద్ధాంజలి ఘటిస్తూ చేసే ప్రసంగాలకు ఎవరిని అనుమతించాలని నిర్ణయించే హక్కు తనకువుంటుందని శ్రీ హిరేన్‌ముఖర్జీ అభ్యంతరాన్ని స్పీకర్ శ్రీ థిల్లాన్ త్రోసి పుచ్చారు.

స్పీకర్ స్థానంలో శ్రీథిల్లాన్ కూర్చోగానే ప్రతుత్వాన్ని ఎవరు పరిపాలిస్తున్నారు అని శ్రీ జ్ఞానేశ్వర్‌మిశ్రా (ఎస్. ఎస్. పి.) అడిగారు.

అధికారపార్టీలోని చీలికలపై చాలామంది సభ్యులు ప్రశ్నలు వేసేందుకు ప్రయత్నించారు.

ప్రశ్నలన్నింటిని త్రోసిపుచ్చి ఎజెండాలో వున్న మొదటి అంశమైన "మృతులకు శ్రద్ధాంజలి" అనే అంశాన్ని స్పీకర్ తీసుకున్నారు.

చనిపోయిన సభ్యులకు లోక్‌సభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబరు 17

నేడు లోక్‌సభ సమావేశమైన అయిదుగురు సభ్యులకు శ్రద్ధాంజలి ఘటించింది. గౌరవమర్యాదలతో రెండు నిమిషాలు సభ్యులు నిలబడ్డారు.

మరణించిన సభ్యులు కీర్తిశేషులు వి. వై. తమస్కర్, మధ్యప్రదేశ్ దుర్గ్ నియోజక వర్గం). దిగ్విజయనాథ్ (సోరఖ్‌పూర్ యం. పి.), సుబిమన్‌ఘోష్, సి. తారామ్ ఆస్థాన్, వి. వి. గాంధి.

శ్రీ దిగ్విజయనాథ్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తూ అయన గొప్ప దేశభక్తుడనీ, విద్యావేత్త అనీ గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయ నిర్మాతల్లో ఒకరని శ్రీమతి గాంధి అన్నారు.

మరణించిన సభ్యుల త్యాగనిరతిని కొనియాడుతూ శ్రీయుతులు హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ (సిండికేట్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు) శ్రీ ఎన్. జి. రంగా (స్వతంత్ర) శ్రీ ఎ. వి. వాజ్‌పాయ్(జనసంఘ్) శ్రీ కె. మనోహరన్ (డి. ఎం. కె) శ్రీ రాజీ (ఎస్. పి. ఐ.) శ్రీ ఎ. కె. గోపాలన్ (మార్క్సిస్టు) శ్రీ ఎస్. ఎన్. ద్వివేది (పి. ఎస్. పి.) శ్రీ ఎన్. వి. భక్తర్జీ (ఇండిపెండెంటు) శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి (వి. కె. డి.) ప్రసంగించారు.

ఇందిరాగాంధీ ప్రభుత్వ పతనానికి సిండికేట్ కృషి

శ్రీ రాంసుభాగ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 17

"నవంబరు 18 న పార్లమెంటు భవనం సమీపంలో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడికి గూండాలనుప్రోత్సహించిన ఈ ప్రభుత్వాన్ని మనం కూల్చివేయబోతున్నాం" అని సిండికేట్ ముఠా లో సభ్యగూపు పార్టీ నాయకుడు శ్రీ రాంసుభాగ్‌సింగ్ చెప్పాడు.

నిన్న శ్రీ నిజలింగప్ప ఇంటిలో జరిగిన తమ ముఠా పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా తెలిపారు.

"మన సంఖ్య నేడు కొద్దే కావచ్చు. ఈ సంఖ్య త్వరలోనే పెరగగలదని హామీ యిస్తున్నాను" అని ఆయన అన్నాడు.

దేశానికి గౌరవప్రదమ, విశ్వాసపాత్రమయిన ప్రభుత్వాన్ని సాధించడము, మహాత్మా గాంధీకి ప్రియమైన విధానాలను అమలు పరిచేటట్లు చూడటం అన్నది తన గ్రూపు ప్రయత్నంగా ఉంటుందని ఆయన అన్నారు.

భూ సంస్కరణల సత్వర అమలుకు, హరిజనుల, ఆదివాసుల జీవన పరిస్థితుల మెరుగుదలకు, గ్రామీణ, పట్టణ రంగాల మధ్య అసమానతలను తొలగింపుకు కేంద్రంలోని ప్రభుత్వంపై తమ గ్రూపు వత్తిడి చేస్తుందన్నారు.

తెనాలిలో కార్మికుల ప్రదర్శన

ఇందిరా గాంధీని బలపరుస్తూ

తెనాలి, నవంబరు 17

15 వ తేదీ సాయం తమ రిక్షాకార్మికులు, మున్సిపల్ కార్మికులు పేరా కార్మికులు యూనియన్ ఏకతాలాలు చేస్తూ "సిండికేట్ నశించాలి," "ప్రకాశంగారికి జై," "ఇందిరా గాంధీ ఏకతాలాలి." "బెంగుళూరు ఏ ఐ. సి. సి తీర్మానం అమలు జరపాలి" అని నినదిస్తూ తెనాలి పట్టణ వీధులలో పూరేగింపు జరిపారు.

ఈ పూరేగింపుకు కార్మిక నాయకులు శ్రీయుతులు ఈదర సాంబశివరావు, దొప్పల పూడి సాంబశివరావు, వల్లూరి సత్యనారాయణ నాయకత్వం వహించారు.

సిండికేటువర్గం సమావేశంలో నిజలింగప్ప ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 16

సిండికేటువర్గం పార్లమెంటరీ పార్టీ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ, రాష్ట్రపతి ఎన్నిక దగ్గరనుండి ప్రధానమంత్రి శ్రమ శక్తిని రాహిత్యంగా ప్రవర్తించడం వలన ఈ పర్యవసానాలు వచ్చాయని అన్నాడు.

సమావేశంలో ప్రసంగించిన శ్రీ యస్. కె పాటిల్, మురార్జీదేశాయ్, రామ్‌సుభాగ్ సింగ్, సంజీవరెడ్డి, అశోక్ మెహతాలు ప్రస్తుత పరిస్థితులకు సిద్ధాంతాలు, విధానాలు కారణంకావని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ పది అంశాల కార్యక్రమాన్ని అమలు చేసేందుకు నూతన గ్రూపు కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఆత్మస్తుతి, పరనిందలకు మాత్రమే ప్రధాన మంత్రి సోషలిస్టు సిద్ధాంతాన్ని వినియోగించుకున్నారని వారు అన్నారు.

శ్రీ దేశాయ్‌కి బదులుగా రామ్‌సుభాగ్‌సింగ్ వంటి యువకులను నాయకులనుగా ఎన్నుకో వలసిందిగా శ్రీ అశోక్ మెహతా, మరి కొంత మంది శ్రీ నిజలింగప్పను, శ్రీ కామరాజ్‌ను కోరారు. పరోక్షంగా శ్రీ మురార్జీకి ఏ పదవి యివ్వకుండా వుండరాదని ఈ నాయకులిద్దరూ అన్నారు.

రాజీ ప్రతిపాదనగా శ్రీ దేశాయిని పార్లమెంటరీ పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ రాజీ ప్రతిపాదనకు శ్రీ దేశాయ్ అంగీకరించారు.

కాంగ్రెసు సమాధి కాపలాదారు !

By Agreement With Sankar's weekly

పార్లమెంట్ వద్ద కోలాహలం

(1 వ పేజీ తరువాయి)

అయనను తమ దగ్గరకు వచ్చి కూర్చోమని ఆహ్వానించారు.

పార్లమెంటు భవనం ముందు క్యూలో నిలబడివున్న ఆశేష ప్రజానీకం నినాదాలు చేయడం ప్రారంభించారు. "మా డిమాండ్లు అమలు పర్చండి" అన్న నినాదాలుగా వీని పర్యవసిస్తాయి. ఈ క్యూలు పార్లమెంటు భవనం మెయిన్ గేట్ వరకు వున్నాయి.

భవనంలోకి ప్రవేశం దొరకని అనేకవేల మంది ప్రజలు కోపంతో తమ పాసులు చూపిస్తూ, తలుపులు తెరవండి. మమ్మల్ని లోపలికి రానివ్వండి. అని అరవడం మొదలు పెట్టారు.

శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ నిజలింగప్పల అనుకూల, వ్యతిరేక నినాదాలు కూడా వినబడ్డాయి. కొంతమంది 'సిండికేటు డౌన్ డౌన్' అంటే మరి కొంతమంది 'ఇండికేట్ డౌన్ డౌన్' అని అరిచారు.

ప్రవేశం లభించని కొంతమంది ప్రజలు, భద్రతా సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు.

లోక్‌సభలో ప్రేక్షకుల గ్యాలరీలో 600 మంది మాత్రమే కూర్చోవడానికి అవకాశం వుంది. కాని లోక్‌సభ సెక్రటేరియట్ మూడువేల పాస్యులను ఇచ్చింది.

అనేకమంది ప్రేక్షకులు భవనంలోకి చొచ్చుకు రావడానికి ప్రయత్నించినప్పుడు చాలా కిటికీఅద్దాలు పగిలిపోయాయి. లోనికి అనుమతింపబడిన ఒక ప్రేక్షకుడు తనకు ఒక మంత్రిపాస్ ఇచ్చారని అదేపో మంత్రిగార్నే అడిగి తెచ్చుకుంటానని అన్నారు.

బీహార్ కాంగ్రెస్ రిక్విజిషన్ సమావేశం

నవంబరు 19 న

పాట్నా, నవంబరు 16

నవంబరు 19 న బీహార్‌లోని సిండికేట్ కాంగ్రెసు అనుకూలముఠా రిక్విజిషన్ సమావేశం జరుపనున్నది.

ఈ సమావేశంలో శ్రీమతి ఇందిరా గాంధి అనుకూలురైనా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. పి శర్మ పైనగా యితర ఆరోపణ చేర్చి పైనగా ప్రకటించిన అవిశ్వాస తీర్మాన, చర్చించబడుతుంది.

నవంబరు 19న విందును ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులందరినీ ఆహ్వానించారని యు. ఎన్. ఐ కు శ్రీ అంబికా చరణ్‌సింగ్ చెప్పారు. భోజనం తరువాత ఉరేగింపుగా సమావేశం జరిగే ప్రదేశానికి సభ్యులు వెళ్ళుతారు. సమావేశం ఎక్కడ జరుగుతుందో తెలుపలేదు.

సిండికేటువర్గం సమావేశంలో నిజలింగప్ప ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 16

సిండికేటువర్గం పార్లమెంటరీ పార్టీ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ, రాష్ట్రపతి ఎన్నిక దగ్గరనుండి ప్రధానమంత్రి శ్రమ శక్తిని రాహిత్యంగా ప్రవర్తించడం వలన ఈ పర్యవసానాలు వచ్చాయని అన్నాడు.

సమావేశంలో ప్రసంగించిన శ్రీ యస్. కె పాటిల్, మురార్జీదేశాయ్, రామ్‌సుభాగ్ సింగ్, సంజీవరెడ్డి, అశోక్ మెహతాలు ప్రస్తుత పరిస్థితులకు సిద్ధాంతాలు, విధానాలు కారణంకావని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ పది అంశాల కార్యక్రమాన్ని అమలు చేసేందుకు నూతన గ్రూపు కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఆత్మస్తుతి, పరనిందలకు మాత్రమే ప్రధాన

సీట్లు కేటాయింపు సభలో గందరగోళం

(1 వ పేజీ తరువాయి)

సభక్ ప్రకటించాడు.

సాయంత్రం 3 గంటలకు తిరిగి సమావేశమైన అనంతరం ఆయన పై విధంగా తెలిపాడు.

నాయకునికి సీట్లు ఏర్పాటు చేయడం జరిగింది. మిగతావారికి రేపు ఏర్పాటు చేస్తారు. ఈ విషయాన్ని నాయకులకు తెలియజేయడం జరిగిందని శ్రీ సభక్ తెలిపాడు.

ప్రసంగించడానికి శ్రీ మిశ్రాకు అనుమతి నిరాకరణ

నేటి ఉదయం సమావేశం వాయిదా పడటానికి ముందుగా సిండికేట్ వర్గం నాయకులు శ్రీ యస్. యస్. మిశ్రా ప్రసంగించడానికి లేవగానే, ఆ గ్రూపుకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించేంతవరకు ప్రసంగించడానికి ఆయనకు సభాధ్యక్షులు శ్రీ సభక్ అనుమతి యివ్వలేదు.

ప్రతిపక్ష వైపునుంచి శ్రీ మిశ్రా ప్రసంగించడానికి వీలులేదని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా అభ్యంతరం తెలపడంతో సభాధ్యక్షులు శ్రీ సభక్ పై రూలింగు యిచ్చారు.

శ్రీ సభక్‌కు అభినందనలు తెలిపే సందర్భంలో శ్రీ కె కె షా ప్రసంగం పూర్తికాగానే ప్రతిపక్ష స్థానాలలో ముందు వరుసలో కూర్చున్న శ్రీ మిశ్రా అభినందన ప్రసంగం చేయడానికి ప్రయత్నించారు. శ్రీ మిశ్రాను అనుమతించాలా లేదా మనే విషయంపై 15 నిముషాలపాటు సభ్యుల అధ్య కేకలు, అరుపులు చలరేగాయి. గందరగోళం జరిగింది.

శ్రీ మిశ్రాను అనుమతిని నిరాకరిస్తూ, గౌరవనీయ సభ్యుడు ప్రసంగించాలని వాంఛిస్తే ఇంతక్రితం కూర్చుంటున్నసీటు నుంచి మాట్లాడవచ్చునని శ్రీ సభక్ అన్నాడు.

తమ సీట్లను మార్చవలసిందిగా కొంత మంది సభ్యుల గ్రూపు తెలిపింది. సీట్ల కేటాయింపు సమస్యపై కానింకా నిర్ణయించ లేదు. ఆ విషయం పరిశీలనలోనున్నది. కనుక ప్రకారం ప్రతి సభ్యుడు తన సీటు నుంచి మాట్లాడవచ్చునని సభాధ్యక్షులు తెలిపారు.

కొంతమంది సభ్యుల గ్రూపు నుంచి తనకు సమాచారం అందిందని శ్రీ సభక్ తెలుపగా 'నాది ఎవరు' అని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించాడు.

ఈ సమస్య చాలా తీవ్రమైనది. ఇంతకు ముందెన్నడూ రాని సమస్య యిది. కాంగ్రెసు పార్టీలో నలభయ్ మంది లేని, క్రొత్త పార్టీకి ఏ రాయితీ లేదనీ చెప్పినంత వరకు సిండికేటు వర్గం ప్రతిపక్షంలో కూర్చోవడం అసమంజసమవుతుందని శ్రీ భూపేష్ గుప్తా వాదిస్తుండగా జనసంఘం సభ్యులుగలరా చేరారు.

శ్రీ మిశ్రాను, ఆయన గ్రూపును గుర్తించినట్లు సభ్యులకు సమాచారం లేదని శ్రీ భూపేష్‌గుప్తా అన్నాడు.

శ్రీ మిశ్రా, స్వతంత్ర, జనసంఘం, సిండికేటు ముఠాకు చెందిన వ్యక్తి అని తనకు తెలుసునని. ప్రతిపక్షంనుంచి ఆయన మాట్లాడడానికి వీలులేదని శ్రీ గుప్తా వ్యాఖ్యానించాడు

శ్రీ మిశ్రాను అసలు సీటు నుంచి మాట్లాడమని కోరవలసిందిగా సభాధ్యక్షులకి శ్రీయుతులు చంద్రశేఖర్, ఎ. పి. కర్మార్కర విజ్ఞప్తి చేశారు.

శ్రీ గుప్తాను అడేసిగా మాట్లాడడానికి అనుమతిండవచ్చునా అని శ్రీ దయాభాయ్ పటేల్ అన్నాడు.

సభ్యుడు తమ తమ స్థానాలలో కూర్చోవలసిందిగా శ్రీ సభక్ విజ్ఞప్తి చేశారు.

యస్. యస్. పి సభ్యుడు శ్రీ రాజ్ నారాయణ్ ప్రసంగిస్తూ మాట్లాడటానికి శ్రీ మిశ్రాను అనుమతించడంలో తప్పిదమేమీలేదు అన్నాడు.

గుర్తించిన ప్రతిపక్ష గ్రూపును అభినందన ప్రసంగం చేయడానికి అనుమతింపవలసిందిగా శ్రీ ఎ. పి. భక్తర్జీ (మార్క్సిస్టు) కోరాడు.

ఒకసారిలో పలువురు సభ్యులు ఒకేసారి మాట్లాడుతుండగా సభలో ఎవరు యేమి చెప్పింది వినిపించలేని పరిస్థితి ఏర్పడింది.

మిశ్రాను మాట్లాడడానికి అనుమతింపవలసిందిగా కోరుతూ శ్రీ ముల్కా గోవింద రెడ్డి (పి. యస్. పి) తీర్మానాన్ని ప్రతిపాదించాలని కోరగా తాను అనుమతి యివ్వలేదని శ్రీ సభక్ తెలిపాడు.

కొంతసేపు తీవ్ర వాగ్వివాదం జరిగిన అనంతరం శ్రీ సభక్ సభను 5 నిముషాల ముందుగా వాయిదా వేశారు.

శ్రీ సభక్‌కు అభినందనలు

సభాధ్యక్షులను, మర్యాదను పెంచడంలో పూర్తి తోడ్పాటును, సహకారాన్ని ప్రభుత్వం యిస్తుందని రాజ్యసభ నూతన అధ్యక్షులు శ్రీ సభక్‌ను అభినందిస్తూ సభా నాయకులు శ్రీ కె. కె. షా హామీ యిచ్చారు.

న్యాయశాస్త్రవేత్తగా, రాజ్యవ్యవహారజ్ఞుడుగా శ్రీ సభక్ శక్తియుక్తులను శ్రీ షా ప్రశంసించారు.

గందరగోళం అనంతరం అనుమతి లభించిన సిండికేటు వర్గం నాయకులు శ్రీ మిశ్రా ప్రసంగిస్తూ పార్లమెంటులో కాంగ్రెసుపార్టీ తరపున చిత్తశుద్ధితో అభినందనలు తెలుపుతున్నాను'అని అనగానే పార్లమెంటులో శ్రీ మిశ్రా కాంగ్రెసుపార్టికి పాతిపెద్దం వహిస్తున్నారా' అని మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ నిరేన్ ఘోష్ ప్రశ్నించారు

సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చోవలసిందిగా శ్రీ సభక్ విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత పరిస్థితి సమయంలో సభాధ్యక్షుడు బాధ్యతలను శ్రీ సభక్ సక్రమంగా నిర్వహిస్తారని తాను ఆశిస్తున్నానని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

ఒకసారిలో పలువురు సభ్యులు ఒకేసారి మాట్లాడుతుండగా సభలో ఎవరు యేమి చెప్పింది వినిపించని పరిస్థితి ఏర్పడింది.

మిశ్రాను మాట్లాడడానికి అనుమతింపవలసిందిగా కోరుతూ శ్రీ ముల్కా గోవింద రెడ్డి (పి. యస్. పి) తీర్మానాన్ని ప్రతిపాదించాలని కోరగా తాను అనుమతి యివ్వలేదని శ్రీ సభక్ తెలిపాడు.

కొంతసేపు తీవ్ర వాగ్వివాదం జరిగిన అనంతరం శ్రీ సభక్ సభను 5 నిముషాల ముందుగా వాయిదా వేశారు.

ప్రతిపక్ష స్థానంలో శ్రీ ఎస్. ఎన్. మిశ్రా

న్యూఢిల్లీ, నవంబరు 17

రాజ్యసభలోని కాంగ్రెస్ సిండికేట్ గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నేడు సభలో స్వతంత్రపార్టీ గ్రూపు నాయకుడు శ్రీ దయాభాయ్‌పటేల్ పక్కన ప్రతిపక్ష సభ్యుల ముందు వరసలోకూర్చున్నారు.

నేటి ఉదయం సభా ప్రారంభంలో శ్రీ మిశ్రా అధికార సభ్యుల బెంచీల నార్లవదుసలో కూర్చున్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో రాజ్యసభ కార్యదర్శితో మాట్లాడాడు.

తదుపరి శ్రీ మిశ్రా బయటకు వెళ్ళాడు. తిరిగి లోపలికివచ్చి ప్రతిపక్ష సభ్యుల ముందు వరసలో కూర్చున్నాడు. స్వతంత్ర, జనసంఘ సభ్యులు బల్లలు గుద్ది హర్షధ్వానాలు చేశారు.

తొలి వార్తలు

న్యూఢిల్లీ, నవంబరు 17

విరామ సమయం తరువాత తిరిగి సమావేశమైన రాజ్యసభ నేటి మధ్యాహ్నం మూడు గంటల వరకు వాయిదా పడింది.

సీట్ల కేటాయింపు విషయాన్ని చైర్మన్ శ్రీ డి యస్ సభక్ పరిశీలిస్తున్నారని అందుకు ఒక గంట వ్యవధి కావాలని ఆయన తెలిపారని అధ్యక్ష స్థానంలో కూర్చున్న శ్రీ ఎం. పి. భార్గవా అన్నాడు.

కాంగ్రెసు చీలికవల్ల ఏర్పడ్డ సీట్ల తగాదా వల్ల సభను కొద్దిసేపు వాయిదా వేయవలసి వచ్చింది

ప్రతిపక్ష నాయకుని స్థానంలోని కొత్త అధ్యక్షుని పరిచయంచేయడం ప్రసంగించే నిమిత్తం శ్రీ మిశ్రా లేవగానే కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా అభ్యంతరం చెప్పాడు.

ఈ సమస్యపై ఎస్. ఎస్.పి స్వతంత్ర, జనసంఘ సభ్యులు కమ్యూనిస్టు, కాంగ్రెస్ సభ్యులతో తర్కించారు.

రాజ్యసభలో సభక్‌కు హర్షధ్వానాలతో స్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 17

శ్రీ జి యస్. పఠక్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత ప్రథమంగా నేడు రాజ్యసభాధ్యక్షుని స్థానంలో కూర్చోగానే సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

రాజ్యసభ నాయకుని స్థానాన్ని గృహ నిర్మాణశాఖా మంత్రి శ్రీ కె. కె. షా స్వీకరించారు

సభా కార్యక్రమాల ప్రారంభానికిముందు కొత్తగా ఎన్నికైన సభ్యులు శ్రీ కె. కె. సుందరమ్ (డి.ఎం.కె) శ్రీ జగదీష్‌చంద్ (కాం) ప్రమాణ స్వీకారం చేశారు.

తొలి వార్తలు

న్యూఢిల్లీ, నవంబరు 17

విరామ సమయం తరువాత తిరిగి సమావేశమైన రాజ్యసభ నేటి మధ్యాహ్నం మూడు గంటల వరకు వాయిదా పడింది.

సీట్ల కేటాయింపు విషయాన్ని చైర్మన్ శ్రీ డి యస్ సభక్ పరిశీలిస్తున్నారని అందుకు ఒక గంట వ్యవధి కావాలని ఆయన తెలిపారని అధ్యక్ష స్థానంలో కూర్చున్న శ్రీ ఎం. పి. భార్గవా అన్నాడు.

కాంగ్రెసు చీలికవల్ల ఏర్పడ్డ సీట్ల తగాదా వల్ల సభను కొద్దిసేపు వాయిదా వేయవలసి వచ్చింది

ఒంగోలు టవున్‌లో భద్రతారాహిత్యం

రాత్రులలో స్త్రీల అపహరణ : రౌడీల విచ్చలవిడి చర్యలు

ఒంగోలు, నవంబరు 17

ఒంగోలులో రౌడీల చర్యలు అధికమైపోతున్నవి. రాత్రి పూట స్త్రీలు వీధుల్లో తిరగడానికి వీలులేకుండా పోతున్నది. 13 వ తేదీరాత్రి సంతపేటలో ఒక యువతిని కొందరు రౌడీలు బలవంతంగా అపహరించుకు పోయారు. పోలీసులకు రిపోర్టు చేసినా ప్రయోజనం లేకపోయింది. డి. యస్. పి. కి రిపోర్టు చేసిన తర్వాతగాని రౌడీలను అరెస్టు చేయలేదు.

ఇటీవల ఒంగోలులో రౌడీయిజం పెచ్చు పెరిగిపోతున్నది. రాత్రిపూట నివాసాలనుండి గానీ, యితర పనులు చూచుకొనిగానీ ఇండ్లకు వెంట స్త్రీలు నడచుట దుర్లభమైపోయింది. ప్రత్యేకించి సంతపేటలో రాత్రిపూట స్త్రీలు బయటకు వచ్చుటకువీలులేకుండా పోతూంది.

13 వ తేదీ రాత్రి ఒక యువతి సంత పేటలో సినిమా చూచిపోతుండగా, ఆపేటలో వుండే రౌడీస్యాంగ్ అనిపించు పట్టుకొని నోటిలో గుడ్డ కుక్కి మెక్కడికో తీసికెళ్ళారు. స్థానికులు అనేక మంది యిది చూసా గూడా రౌడీలకు భయపడి అప్పుడు యేమీ అనలేక పోయారు.

సంతపేటలో ఇలాంటి పనులు ఒకగుట్ట కథ కొత్తగాదు. పేద కుటుంబాల, వర్తకులు నివసించిన యువతులు ఒంటరిగా పోవునప్పుడు పట్టుకొని బలాత్కరించటం పరిపాటైపోయింది. ఈ పేటలోని రౌడీ ముఠాలో ధనికులు, అధికార వర్గానికి చెందిన యువకులు వుండుట ఒక విశేషం. అందుకనే స్థానికులు ఎవ్వరూ వీరిని ఎదిరించలేక పోతున్నారు. క్రింది అధికారులుగూడా వీరి రౌడీయిజాన్ని అరికట్టలేకపోతున్నారు. ఇతర పేటల్లోకి పోయి కొట్లాటల్లో పాల్గొనటం యీ గ్యాంగ్‌కి ఒక కార్యక్రమం. ఇటీవల లాయరుపేటలో ఒక కుటుంబంపై దాడిచేసి ఆ కుటుంబ యజమానిని విపరీతంగా కొట్టివేశారు. అతను హాస్పిటల్‌లో చేర్చబడి వీళ్ళపై కేసు పెట్టబడినప్పటికీ, గొవ్వవారి "ఏపాప్సు"లో ఆ కేసు కాస్తా కొట్టివేయబడినట్లుగా తెలియుచున్నది.

ప్రత్యక్ష సాక్షి కథనం

ఒంగోలు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ వైస్ ప్రెసిడెంటు కూనంనేనివారి పాలెం గ్రామకాపురస్తుడు శ్రీ మేరుయల్లయ్య ఈ సంఘటన గురించి యింకా యిలా తెలియజేస్తున్నాడు:

నేను 13 వ తేది సంతపేటలోవున్న శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్‌కు రెండవ ఆట సినిమాకు వెళ్ళి వస్తున్న సమయంలో తాలూకా పోలీసు స్టేషన్ రోడ్ మీద సినిమా జనం అంతా చూస్తూవుండగా 4 గురు రౌడీలు పెళ్ళూరు గ్రామస్తురాలు 'రమణ' అను అమ్మాయిని బలాత్కారంగా తమ తాలూకా రిక్షాలో వేసుకొని ఆమె గొంతుపై కాలువేసి నొక్కుతూ అగ్రహారంపోయే రైల్వే లైను వైపు తీసుకొని వెళ్ళారు.

నేను యింకా కొంతమంది పైసంఘటన చూచి రిక్షాను వెంబడించి పట్టుకొన్నాము. మేము పట్టుకొన్నవారిలో 1 దాసరి రామారావు (2) చింతాల (3) యానాదిరావు అను వాడ్లున్నూ, ఇంకా కొందరు కలరు. వారిని మేము తాలూకా పోలీసుస్టేషనుకు అప్పగించినాము. పోలీసులు వారు రౌడీలని వారికోరికి పోవద్దనీ నాతో అన్నారు. నేను వెంటనే పైసంఘటనను గూర్చి ఒంగోలు డి.యస్.పి. గార్కి తెల్పగా వారు వెంటనేవచ్చి పైరౌడీలపై తగు చర్యలు తీసుకొన్నారు.

ఒంగోలులో దిక్కులేని శవం

3 రోజులయినా తొలగించని దుస్థితి

ఒంగోలు, నవంబరు 17

ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి ఈనెల 11 వ తేదీ ఉదయంఏవరోస్థితిలేనివ్యక్తి వీరేదనాలతో బాధపడుచుండగా కొందరు దాతాలు దయతలచి తీసుకవచ్చారట. హాస్పిటల్లోని సిబ్బంది, డాక్టరులేనిదే రోగిని లోపలికు రావివ్వ వీలులేదని హాస్పిటల్లోకి అడుగు పెట్టనివ్వలేదట. దయతలచి తీసికువచ్చిన దాతాలు రోగిని బయట కూర్చొనబెట్టి వారి దారిన వారు వెళ్ళి పోయారు. ఎవ్వరూ పట్టించుకొనకపోగా, మధ్యాహ్నానికి హాస్పిటల్ మెయిన్ గేటువద్ద నుకబడినాడు.

11, 12, 13 తేదీలలో ఆ శవం అలాగే వుంది. హాస్పిటల్ సిబ్బందిగాని, రోజులు రెండు, నాళ్లు వాకిలి గుండా వచ్చే దార్లగాని ఆ శవం విషయం పట్టించుకొనలేదు. ఆ దాటనుండే టౌను పోలీసు స్టేషన్ నుండి తాలూకా స్టేషన్‌కు ప్రవర్తించక ఘటనైన పోలీసుల నుండి పెద్ద అపీసరు వరకు రోజంతా తిరుగుతూనే వుంటారు. సమీపంలో యున్న మున్సిపల్ ఆఫీసు అధికారులుగూడా ఈ పీడనే రోజంతా తిరుగుతూ వుంటారు. వీరి కందరికీ ఈ శవం కనబడకుండా, 11 తేదీ నుండి 13 తేదీ మధ్యాహ్నం వరకు ఆ దిక్కులేని శవం అక్కడే రుళ్ళి పోతున్నందుకు ప్రజలు ఆశ్చర్య పడ్డారు.

శింగంపల్లి సర్పంచ్ దౌర్జన్య చర్యలు

పెద్దాపురం, నవంబరు 17

పెద్దాపురంతాలూకా శింగంపల్లిగ్రామంలో వున్న 'సర్వాయి' చెరువులో చేపలు పెంచుకొనుటకుగాను కాకినాడ ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టరు 1969 సంవత్సరం నుండి మూడు సంవత్సరములకు, నెల్లెందవు నెలలో పాట పెట్టి 750 రూపాయలకు శ్రీ సకిలే నాగేశ్వరరావుకు పాట కాయపర్చినారు.

442 రూపాయలు వెంటనే కట్టించుకున్నారు. మిగతాకు బాండు వ్రాయించుకొన్నారు. 3000 చేప పిల్లలు నిచరీస్ డిపార్టుమెంటువారుఅమ్మగా తెచ్చి చెరువులోవేసినారు. కాని ఈనెల 9 న పాటదారుడవైనాలు చేపలుపట్టుకొనుటకువెళ్ళగా గ్రామస్థులు, శ్రీరంగంపల్లి సర్పంచ్ వగైరాలు 25 మందివచ్చి చేపలు పట్టుటకు వీలులేదని, వలలు వగైరా పరికరములు దౌర్జన్యంగా పట్టుకొని పోయినారు. ఈవిషయంపాటదారు శ్రీసకిలే నాగేశ్వరరావు పెద్దాపురం డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు గార్కి న్యాయం చేకూర్చ వలసినదిగా రిపోర్టు యిచ్చినారు.

శ్రీ గోరి పెదకొండయ్య మెమోరియల్ లిటరరీ అసోసియేషన్ స్థాపన

శ్రీ గోరి కృష్ణారావు వారి తండ్రిగారి పేర ఈనెల 11 న వారి బిడ్డింగులో శ్రీ గోరి పెదకొండయ్య మెమోరియల్ "లిటరరీ అసోసియేషన్" పేర "క్లబ్" ప్రారంభోత్సవం చేయబడింది. ఆ సందర్భములో, శ్రీ గోరి పెదకొండయ్య చిత్రపటావిష్కరణ, లైబ్రరీ ప్రారంభోత్సవం శ్రీ మున్నగ రామారావు, (మున్సిపల్ చైర్మన్) శ్రీ మమ్మారెడ్డి ఉదయభాస్కర్ చే చేయబడినవి. అధికులకు అల్పాహారవిందు చేయబడినది.

భూస్వాములచే ఫారెస్టు బంజరు ఆక్రమణ

బందరు తాలూకా కానూరులో

పెడన, నవంబరు 17

కృష్ణాజిల్లా బందరు తాలూకా - కానూరు గ్రామంలో రిజర్వు ఫారెస్టులో ఆదివిగానీ పెద్ద పెద్ద వృక్షాలు గానీ లేవు. ఖాళీగావుంది. సాగుకులాయకమయిన యీ ఫారెస్టు మధ్యగా లజ్జబంత డైనను పెళుతుంది. ఇది నుండ్రానికి 3 లేక 4 పర్లాంగులు దూరంలో వుంటుంది. మరొకప్రక్క పెదపట్నం పంట కాలువ వెళుతుంది. యీ బంజరును కానూరు గ్రామ మధ్య పొర్లిగ్రామములు ఆక్రమించుకొన్నారు. కొద్దిభాగం పెదపట్నం హరిజనులు కూడా ఆక్రమించుకొన్నారు. ఆశ్చర్యం ఏమంటే, యీ బంజరు ప్రక్కనవున్న భూస్వాములు మధ్యతరగతి రైతులు ఇంతకు ముందే కొద్దికొద్దిగా ఆక్రమించుకొని సాగు చేసుకొంటున్నారు. పేదలు ఆక్రమించుకోవడం ప్రారంభం అవుతుందనగా మరింతగా ఆక్రమించుకొని హద్దులు పెట్టుకొన్నారు. దీనిమీద నల్లాలు నంపాదించాలని తమ పాలేర్లు ఆక్రమించుకొన్నారని. యింకా ఎవరో ఆక్రమించారని అంటున్నారు.

ఆక్రమంగా స్థూలు తరలింపు

కానూరుగ్రామ జనాభా సుమారు 1300 మంది వుంటారు. ఇందులో సుమారు 1200 మంది ఒకే ప్రాంతంలో వుంటున్నారు. కొద్దిమందిమాత్రం గ్రామానికికొంతదూరంలో ఇళ్ళు కట్టుకొని వుంటున్నారు. వెంటనే ప్రాథమిక స్కూలు కట్టుటకు శ్రీ బొమ్మిడి వీర్ల వెంకయ్య సుమారు 0.15 సెంటు స్థలం ఉచితంగా ఇచ్చుటకు అంగీకరించారు. ఇంతకుపూర్వం వరకు స్కూలు ఈ స్థలంలోనే వుంది. ఇటీవల స్కూలు పాక కట్టించవలసి వస్తే స్కూలునే అశ్రయించి ఎత్తివేసి సుమారు 100 మంది నివసిస్తున్న ప్రాంతానికి తరలించారు. ఈ తర్వాత గ్రామములో దాల - దారికలకు దాలా నష్టకరంగా వుండని, తక్షణంస్కూలును యదాస్థానంలో పెట్టించాలని ఇచ్చటి ప్రజలు కోరుతున్నారు.

అసన్‌సోల్ బొగ్గుగనిలో మంటలు

అసన్‌సోల్, నవంబరు 14

అసన్‌సోల్‌లోని ఒక బొగ్గుగనిలో గత మానెంనుండి మంటలు వస్తున్నాయి.

ఈ మంటలవలన బొగ్గుగనికి సమీపపు రైలు మార్గానికి, రెండు పారిశ్రామిక సంస్థలకు నివసితమైన నష్టం వాటిల్లింది. మంటలనుఇంతవరకు ఆదుపుకి కిలేకపోయారు. అందుకే ప్రత్యేక నివుణులువచ్చి మంటలను ఇంకా వ్యాపింపకుండా నిరోధించగలిగారు. ఓడిపోయినారు.

మున్సిపాల్టీగా మంగళగిరి

మంత్రిచే ప్రారంభోత్సవం

మంగళగిరి, నవంబరు 17

మంగళగిరి మునిసిపాలిటీకి ప్రారంభోత్సవం నవంబరు 11 వ తేదీ మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ యస్. చెంచురామానాయుడు చేశారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు స్థానిక శాసన సభ్యుడు శ్రీ టి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఈసందర్భంలో మంత్రి శ్రీ చెంచురామానాయుడు మాట్లాడుతూ దారి తక్కువయ్యగల మంగళగిరిని మున్సిపాలిటీ చెయ్యటానికి కొందరు వ్యతిరేకించినప్పటికీ పెరుగుతున్న పట్టణాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీ చెయ్యటం జరిగిందన్నారు.

మంత్రి తనకు ముందు మాట్లాడిన శ్రీ చేబ్రోలు హనుమయ్య ఉపన్యాసం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మున్సిపాలిటీలకు సహాయం చెయ్యాలనేమ, అందువల్ల మున్సిపల్ చైర్మన్లు, సత్యాగ్రహం చెయ్యటమో రాజీనామా చెయ్యటమో జరుగుతుందని. చెప్పిన దానికి సమాధానంగా ప్రభుత్వాన్ని బెదిరించి ఎవరు ఏ పనులు సాధించుకొనలేరనీ సమస్యలు పరిష్కారానికి నాలుగుగోడలకు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి పనులు చేయించు కొనాలని హితబోధచేశారు.

అంతకుముందు గుంటూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడారు.

శ్రీ కాళంగి వెంకటరత్నం కృతజ్ఞతా వందనాలతో సభ ముగిసింది.

అమలాపురంలో సైకిళ్ళ దొంగతనం

అమలాపురం, నవంబరు 17

కోనసీమకు ప్రధాన కేంద్రమయిన అమలాపురం పట్టణంలో గత నెలరోజుల నుండి సైకిళ్ళ దొంగతనాలు దారుణంగా ఎక్కువగా ఉన్నాయి. ప్రారంభంలో అనవర్తి ఎక్కువగా గాంధీ, మెయిన్ బజారులో కాపీ హోటల్సు, దుకాణాలు, ధ్యానకులు, హైస్కూలు, కాలేజీల, వద్ద పట్టబడిన తాళం వేసి పెట్టిన కొత్త సైకిళ్ళు పోవటంతో ఆరంభమై, క్రమేపీ ప్రతిరోజూ ఏదో ఒక వీధి లోకి ఇళ్ళముందు తాళం వేసి పెట్టిన సైకిళ్ళు కూడ, కొత్త వి, పాతవీనూ, ఇంట్లోకి వెళ్ళి తిరిగివచ్చే తక్కువ వ్యవధిలోకూడ ఎత్తుకు పోతున్నారు. పోలీసువారికి రిపోర్టులు ఇచ్చినప్పటికి ఏ ఒక్క సైకిలు ఇంతవరకు దొరకలేదు.

అనువద్దులైన దొంగల ముఠావల్ల మాత్రమే ఈ దొంగతనాలు జరుగుతున్నట్లు భావించబడుతోంది. పోలీసు అధికారులు సమర్థుడైన, అవసరమగు తగు చర్యలు ఇప్పుడైనా తీసుకొని, పట్టణములోనికి ఈ సైకిళ్ళ దొంగతనాలు, అరికట్టి, ప్రజలు పడుతున్న ఆందోళనలనుండి విముక్తిచేయవలసి. అమలాపురం పట్టణ ప్రజలు పోలీసు అధికారులను కోరుచున్నారు.

గుంటూరు జిల్లా వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

గౌరీశంకర్ హోటల్ కార్మికుల సమ్మె విరమణ

గుంటూరు, నవంబరు 16

స్థానిక గౌరీశంకర్ కాఫీహోటల్ పని వారందర్నీ పనిలోనికి తీసుకొనుటకు పోలీసు అధికారుల సమక్షంలో హోటల్ యజమాని నవంబరు 11 వ తేదీ రాత్రి అంగీకరించారు.

రాత్రి 11-60 గంటలకు ఆంధ్రవర్తక మున్సిపల్ వంటవాళ్ళ వర్కర్సు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రౌతు నాగయ్య ఇచ్చిన పిలుపు మేరకు 6 రోజులుగా హోటల్ యజమాని నిరాహార దీక్షను కొనసాగిస్తున్న సిటీ హోటల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ కె. రామారావు నిరాహార దీక్షను విరమించారు.

12 వ తేదీ ఉదయం హోటల్ వర్కర్లు అందరూ 14 రోజుల నుండి చేస్తున్న సమ్మెను విరమించి తిరిగి పనులలోనికి ప్రవేశించారు.

60 మంది బంజరు ఆక్రమణ దార్లు విముదల

వల్లూరుతాలూకా ఫారెస్టు బంజరు ఆక్రమణ సందర్భంలో అరెస్టు చేయబడి శిక్ష విధించబడిన 60 మందిని జిల్లా కోర్టులో కేసు కొట్టివేసి 12వ తేదీన విడుదల చేశారు.

వీరికి గురజాల సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో 3 నెలల శిక్ష విధించిన విషయం పాఠకులకు విదితమే.

విడుదలయిన సత్యాగ్రహులకు స్వాగతం

వల్లూరు తాలూకా ఆక్రమణ సందర్భాన అరెస్టు చేయబడి శిక్ష పొందిన 22 మందితోకూడిన ప్రథమదళం శిక్షను పూర్తిచేసి ఈ నెల 12 న గుంటూరు సబ్ జైలునుండి విముక్తు అయ్యారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ వల్లూరి గింగాధరరావు, వల్లూరు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కోలా సత్యనారాయణలు స్వాగతమిచ్చారు.

గుంటూరు కలెక్టరాఫీసు వద్ద మోసాలు-దొంగతనాలు

కలెక్టరాఫీసులోని జిల్లా ప్రెజరీ ఆఫీసు మెయిన్‌గేటువద్ద 11 వ తేదీ సాయంత్రం 6½ గంటలకు తాళం వేసి వుంచిన రాలి సైకిళ్ళను ఎవరో ఎత్తుకపోయారు.

ఈ సైకిలు శ్రీ వి. రంగారావు కలెక్టరేటు పోస్టాఫీసు గుమాస్తాది. ఆయన సైకిలు అపహరణను గురించి పట్టాభిపురం పోలీసు స్టేషనులో రిపోర్టు చేశారు.

కలెక్టరాఫీసు పరిసరాల్లో, ఉద్యోగాలిప్పిస్తామని, చిల్లరమార్పి ఇస్తామని, డబ్బు ఇప్పుడే చూచి యిస్తామని గడియారాలు, వుంగరాలు, సైకిళ్ళు పనిపై పరిసర ప్రాంతాలనుంచి వచ్చే అమాయక గ్రామీణ ప్రజలను మోసకారులుమాత్రం చాలా రోజులనుంచి రకరకాలుగా మోసాలు, దొంగతనాలు సాగిస్తున్నారు. దాదాపుగా ఉన్నతాధికారి ఒకరు విశాలాంధ్ర విలేకరితో మోసాలు, దొంగతనాలను గురించి వివరిస్తూ ఈ మోసకారులతో కొందరు పోలీసులు లాలూచీపడుతున్నదని అందువలనే కలెక్టరాఫీసులో విస్తృతంగా దొంగతనాలు, మోసాలు జరుగుతున్నవని అన్నారు.

దాచేపల్లి ఫారెస్టు బంజరు ఆక్రమణదార్ల శిక్ష తగ్గింపు

వల్లూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు శ్రీ బంత్ర అప్పారావు, దాచేపల్లి గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ గరికపాటి హుస్సేన్ సాను కల్యాణ దాచేపల్లి ఫారెస్టు బంజరు ఆక్రమణ సందర్భాన అరెస్టు అయిన మొదటి దళం 22 మందిని గుంటూరు జిల్లా అడిషనల్ సెషన్సు జడ్జి విచారించి 3 నెలల నుండి 10 రోజులకు శిక్షను తగ్గించుతూ తీర్పు నిచ్చారు. నిందితులను గుంటూరు సబ్ జైలుకు పంపారు.

తిరుమల తిరుపతి సమాచార కేంద్రానికి శంకుస్థాపన

స్థానిక రాజావారి కోటలో నిర్మింపనున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి కల్యాణ మండపం, సమాచార కేంద్ర తొలి భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 7 వ తేదీన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో ముఖ్యమంత్రిగారుమాట్లాడుతూ, ఈప్రదేశాల నిర్మాణంలో కీర్తికర వుట్టిపడుతుందని, పట్టణాలలో నీ దుస్థితిని ఈ భవనాలు మార్చి స్వర్గధామ లక్షణం అందించగలవని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

గుంటూరు మున్సిపాల్టీ ఆధ్వర్యంలో నిర్మించవలసి వుంటుందని హామీ ముఖ్యమంత్రి హెచ్చరించారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో కార్డియాలజీ విభాగం

ప్రభుత్వ ఆసుపత్రిలో గత నెల 27 వ తేదీ నుంచి కార్డియాలజీ విభాగాన్ని ప్రత్యేకంగా వైద్యాధికారులు ఏర్పరచారు.

గతంలో గుండెజబ్బుతో బాధపడేరోగులు, ఇతర రోగులతో కలసి వున్నందున ప్రత్యేక వైద్య చికిత్స జరిగేది కాదు. ప్రత్యేక విభాగం ఏర్పరచినందున ఎనిమిదిమంది డాక్టర్లు గుండెజబ్బు రోగుల రోగనిర్ణయం, ఎక్స్‌రే, వైద్య చికిత్సలకై ప్రత్యేకంగా నియమితులైనారు.

ఆసుపత్రికి వస్తున్న రోగులలో నూటికి ఇరవై మంది రోగులు గుండెజబ్బుకు సంబంధించిన వారేనని తెలుస్తున్నది.

గుండెజబ్బుతో ఎప్పుడే మృతుల సంఖ్య సగంవరకు నివారించుటకు అవకాశాలున్నవని ప్రముఖ డాక్టరు ఒకరు అన్నారు.

కార్డియాలజీ విభాగం అభివృద్ధికి వైద్యాధికారులు మరింత గైకొని, ఆధునిక వైద్య పరికరాలను కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో వున్నది.

మార్క్సిస్టుపార్టీ ఆధ్వర్యాన జిల్లా బంజరు మహాసభ

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జిల్లా బంజరు మహాసభ విన్న స్థానిక గౌతమీ లాడ్జిలో జరిగింది.

ఈ సందర్భంగా పట్టణంలో పూలేగింపు జరిపి జిల్లా కలెక్టరుకు ఈ సమస్యపై ఒక మెమొరాండం సమర్పించారు. మెమొరాండంపై శ్రీ గుంటూరు బాపయ్య, శ్రీ కొరిటాల సత్యనారాయణ, దోసి మోషే, శ్రీ బావిశాల గోపాలకృష్ణయ్య సంతకాలు చేశారు.

తరువాత గాంధీ పార్కులో బహిరంగ సభ జరిగింది.

అచ్చంపేటలో బాలల దినోత్సవం

నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా గుంటూరుజిల్లా, నరసరావుపేట తాలూకా, అచ్చంపేట జిల్లాపరిషత్ హైస్కూలులో ఈనెల 14 న బాలల దినోత్సవం జరిపారు.

హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. యస్. మాధవరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించి ఉత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

గ్రామదేవత ఊరేగింపు సందర్భంగా జరిగిన ఘర్షణలో ఇద్దరి మృతి

హైదరాబాద్, నవంబరు 16

కడప జిల్లాలోని 'పాటిమీది పల్లి'లో గ్రామదేవత ఊరేగింపు విషయమై విన్నటి రోజున ఇరువర్గాలమధ్య ఘర్షణ జరగగా ఇద్దరు వ్యక్తులు మరణించారు.

ఈ ఘర్షణలో కత్తులు, బరిసెలను విచ్చలవిడిగా ఉపయోగించినట్లు ఇక్కడకు చేరిన అధికార వర్గమావలన తెలుస్తూంది. ఈ ఘర్షణలో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు వీరిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగావుంది.

విజయవాడలో నెహ్రూ జయంతి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 14

విజయవాడలో నెహ్రూ 80 వ జయంతి సందర్భంగా వివిధ పాఠశాలల్లోను, వివిధ సాంస్కృతిక సంఘాల ఆధ్వర్యాన బాలల దినోత్సవం జరిగింది.

ఇండో - జి. డి. ఆర్ మైత్రీ సంఘం

భారత్. తూర్పు జర్మనీ మైత్రీ సంఘం ఆధ్వర్యాన నేటి ఉదయం పున్నమ్మతోటలోని మాంటిస్సోరీ పాఠశాలలో జరిగిన నెహ్రూ జయంతిసభకు శ్రీ కాట్రగడ్డ నారాయణరావు అధ్యక్షతవహించారు. శ్రీ వి.ఎల్. నరసింహారావు (విజయా టుబ్యులేటర్ కాలేజి ప్రిన్సిపాల్.) శ్రీమతి వి. కోటేశ్వరమ్మ (మాంటిస్సోరీ పాఠశాల ప్రిన్సిపాల్) శ్రీ కె. రామకోటేశ్వరరావు (రాష్ట్రఇన్కంటాక్సు ప్రధానకార్యదర్శి) శ్రీ తుమ్మల వెంకట్రామయ్య (విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు) శ్రీ ఎస్. జనకారావు. శ్రీ అబ్బూరి పురుషోత్తం ప్రసంగిస్తూ నెహ్రూ జీవితాన్ని గురించి, సాంస్కృతిక, రాజకీయ తదితర రంగాలలో ఆయన ప్రతిభను గూర్చి వివరించి నివాళి అర్పించారు. నెహ్రూ విజయవాడ ఇంగ్లీషు తెలుగులో అప్పగించిన విద్యార్థులకు డాక్టర్ వై. మధుసూదనరావు బహుమతి ప్రదానం గావించారు.

భారత - జి. డి. ఆర్. మైత్రీ సంఘం కార్యదర్శి శ్రీ ఉపేంద్ర వందన సమర్పణ గావించారు.

భారత సేవక్ సమాజ్ ఆధ్వర్యాన సభ

భారత్ సేవక సమాజ్ కృష్ణాజిల్లా, విజయవాడ పట్టణ శాఖ ఆధ్వర్యాన నేటి సాయంత్రం రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన నెహ్రూ జయంతి సభకు రాష్ట్ర రవాణా మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య అధ్యక్షత వహించారు. సభను కానసనత్యులు శ్రీ బావిశాల గోపాలకృష్ణయ్య ప్రారంభిస్తూ నెహ్రూ తత్వాన్ని వివరించారు.

భారత సేవక సమాజ్‌కు నెహ్రూ స్థాపనాధ్యక్షులు. రాష్ట్ర సమాజ్ ఆధ్యక్షులు కార్యదర్శి శ్రీ యం. సుబ్బారావు తెలియపరిచారు. అన్ని జిల్లాలలోను గాంధీ ఆశ్రమ క్షేత్రాలనే పేరుతో వ్యవసాయ క్షేత్రాలను సమాజ్ ఆధ్వర్య పనులకోసం నిర్వహించదలచినట్లు, కృష్ణా, గుంటూరు, అమ్మవరపేట, గోదావరి జిల్లాలలో 1500 ఇళ్ళ నిర్మాణాన్ని సమాజ్ చేపట్టదల్చినట్లు ఆయన చెప్పారు. జిల్లా సమాజ్ అధ్యక్షులు శ్రీ నరసింహారావు స్వాగతం పలికారు.

ప్రగతి నికేతన్‌లో బాలల దినం

విజయవాడలోని ప్రగతి నికేతన్ వసతి విద్యాలయంలో నవంబరు 14న నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం జరిపారు. శ్రీ సోమవరపు సుబ్బారావు జాతీయ పతాకం ఎగురవేశారు.

నెహ్రూ కలలు పరిరక్షించేందుకు పాటుపడాలని విద్యార్థులను ఆయన ఉద్బోధించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎలమంచిలి చంద్రశేఖర్ వందన సమర్పణ గావించారు.

మోతీలాల్ హరిప్రసాద్ మిల్లు కార్మికుల విజయం

170 రోజులుగా సాగుతున్న సమ్మె విరమణ

గుంటూరు, నవంబరు 17

గుంటూరులోని మోతీలాల్ హరిప్రసాద్ మిల్లు పని వారలు 170 రోజులుగా జరుపుతున్నసమ్మె విరమించబడింది. యజమానులకు - కార్మికులకు అపరిష్కృత సమస్యలపై ఒప్పందం కుదిరినందున సమ్మె విరమింపబడింది. కార్మికులకు ఇది విజయంగా భావించబడుతూ వుంది.

పనినుండి తొలగించిన యూనియన్ కార్యకర్తలను తిరిగి పనిలో పెట్టుకోనందున పనివారల వేతనాలు పెంచుటకు మేనేజిమెంటు తిరస్కరించినందున 1969 మే నెల 27 వ తేదీనుండి గుంటూరులోన మోతీలాల్ హరిప్రసాద్ మిల్లు పనివారలు సమ్మె ప్రారంభించారు. ప్రభుత్వ లేదా డిపార్టుమెంటు సంప్రతింపులు జరిపినప్పటికీ మేనేజిమెంటు మొండి వైఖరి కారణంగా విఫలమైంది.

సమ్మె దీర్ఘకాలం జరిగితే కార్మికులు నిరుత్సాహపడి అనైక్యతతో లొంగిపోయి పనిలోనికి ప్రవేశిస్తారని యజమానులు ఆశిస్తూ సంప్రతింపులకు సుముఖత జూపలేదు. కాని పనివారలలో సమ్మెరోజులు పెరుగుతున్నకొద్దీ ఐక్యత పెరుగుతూ వచ్చింది. తత్ఫలితంగా మేనేజిమెంటు తన మొండి వైఖరిని మార్చుకోక తప్పింది కాదు చిట్టచివరకు లేబర్ డిపార్టుమెంటు, కార్మిక మంత్రి శ్రీ సంజీవరెడ్డి కోర్యం కల్పించుకున్న ఫలితంగా యజమానులకు, యూనియన్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. వివిధ స్థాయిలలో జరిగిన సంప్రతింపులలో కార్మిక నాయకులు శ్రీయుతులు జోస్యభట్ల సత్యనారాయణ, కనుపర్తి నాగయ్య, మల్లయ్య లింగం గారలు పాల్గొన్నారు.

ఒప్పందం వివరాలు

కార్మికులకు వారి వేతనములను బట్టి మూడు తరగతులుగా విభజించి రు. 6, 8, 10 లు పెంపులు ఇచ్చుటకు మేనేజిమెంటు అంగీకరించింది.

రోజు కార్మికులకు కనీస మూలి రు. 2.50 పుంటుంది. రు. 2.50 లు అంతకంటే ఎక్కువ రోజుమూలి వచ్చువారికు రోజుకు 0.25 పైసలు పెంపులు చేస్తారు.

పనినుండి తొలగించిన 7 గురు కార్మిక కార్యకర్తలలో ఆసుగురిని పనిలో పెట్టుకొనుటకు అంగీకరించబడింది.

తొలగించిన యూనియన్ అధ్యక్షుల విషయము, మూడు కార్మికుల రేట్లు పెంపులు విషయమూ కార్మికమంత్రి శ్రీ సంజీవరెడ్డి మధ్యవర్తిత్వమునకు వదలుటకు అంగీకారం తెలిపింది.

పై కోర్కెలపై ఒప్పందం కుదిరిన పరిణామంగా 170 రోజులనుండి సాగుతున్న సమ్మె 14 వ తేదీ మధ్యాహ్నం నుండి విరమింపబడింది.

14 వ తేదీ మధ్యాహ్నం మిల్లు గేటు ముందు యూనియన్ అధ్యక్షులు శ్రీ కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ దీర్ఘకాల సమ్మె జరిపి విజయం సాధించిన కార్మికుల ఐక్య పోరాటాన్ని అభినందించారు. యూనియన్ కార్యదర్శి శ్రీ జి. వి. కృష్ణారావు మాట్లాడుతూ సమ్మెకు ముందు మిల్లులోనికార్మికులస్థితిగతులు, సమ్మెకాలంలో జరిగిన సంప్రతింపులు, భవిష్యత్తులో మిల్లులో కార్మికులు వ్యవహరించవలసిన తీరు వివరిస్తూ మేనేజిమెంటు అవలంబించు సంఘ విచ్ఛిన్నకర చర్యలను ఎప్పటికప్పుడు ఎదుర్కొంటూ ఐక్యతతో పటిష్టమైన సంఘాన్ని రూపొందించుకోవలసిన అవసరాన్ని వివరించారు.

వరదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ దీర్ఘకాల సమ్మె జరిపి విజయం సాధించిన కార్మికుల ఐక్య పోరాటాన్ని అభినందించారు. యూనియన్ కార్యదర్శి శ్రీ జి. వి. కృష్ణారావు మాట్లాడుతూ సమ్మెకు ముందు మిల్లులోనికార్మికులస్థితిగతులు, సమ్మెకాలంలో జరిగిన సంప్రతింపులు, భవిష్యత్తులో మిల్లులో కార్మికులు వ్యవహరించవలసిన తీరు వివరిస్తూ మేనేజిమెంటు అవలంబించు సంఘ విచ్ఛిన్నకర చర్యలను ఎప్పటికప్పుడు ఎదుర్కొంటూ ఐక్యతతో పటిష్టమైన సంఘాన్ని రూపొందించుకోవలసిన అవసరాన్ని వివరించారు.

ఉయ్యూరు ప్రాంతంలో చెరకు తోటలకు నష్టం

సహాయ చర్యలకు అభ్యర్థన

ఉయ్యూరు, నవంబరు 17

నవంబరు 7 వ తేదీన వీచిన పెనుతుపానువలన కృష్ణాజిల్లాలోని 28,000 ఎకరాలలో చెరకు తోటలకు తీవ్రనష్టం వాటిల్లినందున వెంటనే తగు సహాయక చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఉయ్యూరు చెరకు అభివృద్ధి మండలి సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం ఇటీవల శ్రీ మల్లెల బద్మనారాయణ అధ్యక్

విశాలాంధ్ర

1969 నవంబరు 18 మంగళవారం

బాధ్వాఖాన్

అంతర్జాతీయ శాంతి, సౌభ్రాతృత్వాల ప్రోత్సాహానికై పాటుపడిన జవహర్‌లాల్ నెహ్రూ ఎవార్డును ఈ సంవత్సరం బాధ్వాఖానకు సమర్పించటం ఎంతోసముచితం.

రాష్ట్రపతి శ్రీ గిరి పేర్కొన్నట్లు బాధ్వాఖాన్ విశ్వపౌరుడు. గాంధీజీ మౌలిక సిద్ధాంతమైన మత సామరస్యాన్ని, విశ్వమానవ ప్రేమ సందేశాన్ని చిత్తశుద్ధితో అమలు జరుపుతున్న మహనీయుడు. దేశ స్వాతంత్ర్యం కొరకు ఆనాడు, ఘనమైన ప్రజల స్వయం నిర్ణయాధికారానికై ఈనాడు దశాబ్దాల తరబడి దీర్ఘకారాగార వాసం అనుభవించిన ధీరుడు.

యుద్ధ ప్రియులు, పౌరుష ప్రధానులు ఐన పఠాన్ జాతిలో ఉద్భవించి, ఐక్యతా సందేశం ద్వారా, ఆ జాతిలోని అంతఃకలహాలను సమసింపజేసిన ప్రేమమూర్తి. భారతీయులకు అత్యంత ప్రీతి పాత్రుడు.

80 ఏండ్లకు పైబడిన ఈ వృద్ధ మూర్తి మన దేశం వచ్చి, మత కల్లోల మహామారికి గురైన గుజరాత్‌లో పర్యటించి, శాంతి సందేశాన్ని అందించటమే ఆయన కార్య దీక్షకు, తార్కాణం.

నెహ్రూ ఎవార్డును బాధ్వాఖాన్‌కు సమర్పించటంతో మన బాధ్యత తీరిపోలేదు. మత సామరస్య సాధనకై ప్రతి భారతీయుడు దీక్ష వహించి కృషి చేయడమే ఆయనను గౌరవించినట్లు.

వెంకటేశ్వర యూనివర్శిటీ విద్యార్థుల సమ్మె

ప్రస్తుత పరీక్షా విధానం విద్యార్థుల నిజమైన ప్రతిభను పరీక్షించలేక పోతున్నదనే విషయం విద్యావేత్తలందరూ అంగీకరిస్తున్నారు.

ఈ పరీక్షా విధానాన్ని సమూలంగా మార్చివేయాలని రాధాకృష్ణ కమిషన్, కొఠారీ కమిషన్ మున్నగు పరిశీలన సంఘాలు సిఫారసులు చేశాయి. కాని ఇంతవరకు ఈ పరీక్షా విధానం మూలచటంలో మార్పు రాలేదు. పరీక్షా నిబంధనలను తరుచూ మార్చుతూ విద్యార్థులపై ప్రయోగాలు మాత్రం చేస్తున్నారు.

ఇందువలన సత్ఫలితాలు కలుగకపోగా విద్యార్థులలో తీవ్ర అసంతృప్తి వ్యాపించుతూంది.

లోగడ ఆంధ్రా యూనివర్శిటీలో ఈ పరీక్షా నిబంధనల మార్పుకై ఆందోళన జరిగినట్లే ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో కూడా ఆందోళన, సమ్మెలు ప్రారంభమైనాయి ఈ యూనివర్శిటీలో 1963 లో న్యూ రెగ్యులేషన్సు ప్రవేశపెట్టారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఈ నిబంధనలను మార్చుచేశారు.

ఇందువలన మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో రెండవ సంవత్సరం కోర్సును పూర్తి చేయలేని విద్యార్థులు మూడవ సంవత్సరంలో ప్రవేశించి పేపర్లవారీగా పరీక్షలకు కూర్చునే అవకాశం పోతుంది. ఇట్టి అవకాశం యివ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థులు పరీక్షలకు కూచునే అవకాశాలు సాధ్యమైనన్ని తగ్గించాలని అధికారులు భావించడమే ఈ ప్రస్తుత మార్పుకు కారణమని బోధపడుతుంది ఈ వైఖరి సరియైనది కాదు.

అందుచేత విద్యార్థుల కోర్కెను మన్నించి న్యూ రెగ్యులేషన్సును శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ అధికారులు పునరుద్ధరించటం అవసరం.

పార్టీలమధ్య కలహాల నివారణ

బెంగాల్ ఐక్యసంఘటన పార్టీల అంగీకారం

కలకత్తా, నవంబరు 18

పశ్చిమ బెంగాల్ 24 పరగణాల జిల్లాలోని 7 ఐక్య సంఘటన పార్టీల ప్రతినిధులు నిన్న యిక్కడ సమావేశమై పరస్పర పోట్ల కాలంలో పార్టీలమధ్య కలహాలను నివారించాలని అంగీకరించారు.

పంటల కోత కాలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 500 పైగా ప్రత్యేక పోలీసు క్యాంపులను ఏర్పాటు చేయనున్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

వివిధ పార్టీలమధ్య కుదిరిన 60 వేల ఒప్పందం ప్రతులను ప్రజలకు పంచాలని నిశ్చయించినట్లు రాష్ట్ర రిహేబ్యూటేషన్ మంత్రి శ్రీ హరేకృష్ణ కోనార్ తెలియజేశారు.

శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రకటన

రాష్ట్రంలో నవంబరు 27 లోపల శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపడక పోయిన పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక నిరాహారదీక్ష రూపంలో సత్యాగ్రహాన్ని ప్రారంభించాలన్న బంగ్లా కాంగ్రెస్ నిర్ణయంలో ఎలాంటి మార్పులేదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడు తెలియజేశారు.

ప్రధాని పై సంజీవరెడ్డి ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబర్ 16

రాష్ట్రపతి ఎన్నిక పోటీలోకి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అనవసరంగా తనను లాగారని శ్రీ సంజీవరెడ్డి ఆరోపించారు.

నిజలింగప్ప వర్గం కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సంక్షోభం రాష్ట్రపతి ఎన్నిక దగ్గర నుండి ప్రారంభమయింది కాబట్టి, తన అభ్యర్థిత్వం తొలివెనుకనాటే నిరసించాలను కుంటున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. మే 17 న రేడియో ప్రధాన మంత్రి తనను ఆహ్వానించి, తానే రాష్ట్రపతి పదవికి సంబంధించి అభ్యర్థినని చెప్పారని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. తదుపరి ఆమె తన వైఖరిని మార్చుకున్నారని ఆయన ఆరోపించారు.

తుపాను బాధితులకు రు. 2785 లక్షల విరాళం

హైదరాబాద్, నవంబరు 17

ఆంధ్ర ప్రదేశ్ తుపాను బాధితుల సహాయార్థం, విన్‌టెల్ రైట్స్ లిమిటెడ్ అనే బొంబాయి సంస్థ పారిశ్రామిక సేవాసంఘం ప్రెసిడెంటు శ్రీమతి యం. దారినాయంపించిన రు. 2785.05 లక్షలాన్ని దక్షిణ మధ్య రైల్వే మహిళా సంఘం ప్రెసిడెంటు శ్రీమతి ఎ. స్వామినాథన్ నవంబర్ 14 న రాష్ట్రపతి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అందజేశారు.

కోస్తాజిల్లాలలో తుపాను బాధితుల దుర్భర పరిస్థితి

ఉండటానికి యిల్లు, తినడానికి తిండిలేక ప్రజల యిక్కట్లు

విజయవాడ, నవంబరు 17

ఇటీవల కోస్తా జిల్లాలలో సంభవించిన తుపాను బీభత్సానికి ప్రజలు అనేక యిక్కట్లకు గురౌతున్నారు. ఉండటానికి యిల్లులేక, చేసుకోడానికి పనిలేక తినడానికి తిండిలేక అనేక యాతనలు అనుభవిస్తున్నట్లు వివిధ ప్రాంతాలనుండి వార్తలు అందుతున్నాయి.

తూర్పు గోదావరిజిల్లా కోనసీమ ప్రాంతంలో యిటీవల సంభవించిన తుపానుకు వేలాది ఎకరాలలో కొబ్బరి, అరటి, చెరకు తోటలు తుడిచిపెట్టుకుపోయాయి మామిడి, పనస, సపోటా, బత్తాయి, నారింజ, నిమ్మ తామి వగైరా పండ్లచెట్లు అకాలవర్షాలతో పెల్లగించుకుపోయాయి సుమారు 60 శాతం పశువుల నాశనమైనాయి. సముద్రతీర ప్రాంత టూరులలో ఉప్పెనకు మూడులు కొంత వాడిపోయాయి. వేలాది యిండ్లు కూలిపోయాయి

ఈ సమస్యపై కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, యువజనసంఘాల ప్రతినిధులు నవంబరు 9 వ తేదీన ముమ్మిడివరం తహశీలుదారును కలుసుకుని మెమోరాండం యిచ్చారు.

రైతాంగానికి వడ్డీలేని పెట్టుబడి అప్పులు యివ్వాలనీ, శిస్తులు సగానికి తగ్గించాలనీ, కౌలుకాలం పొడిగించాలనీ, యింకా మరిన్ని కోర్కెలతో మెమోరాండం సమర్పించారు.

శాసనసభ్యులు శ్రీ ప్రభాకర చౌదరి విజ్ఞప్తి

తుపానులో నష్టపడిన ప్రతి గృహస్థుకీ రు. 50/- లు తగ్గకుండా ప్రభుత్వం సహాయం యివ్వాలని కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు నవంబరు 15 న రాజమండ్రి వచ్చిన సందర్భంగా విజ్ఞప్తిచేశారు.

రాజమండ్రి మున్సిపల్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు, శాసనసభ్యులు శ్రీ బత్తిన సుబ్బారావు, తదితరులు మంత్రిని కలుసుకుని తుపాను నష్టాలను వివరించారు.

తుపాను బాధితులు ఎల్లు ఉదారంగా వ్యవహరించాల్సిందిగా మంత్రి రిహేబ్యూ అధికారులను ఆదేశించారు. ఉభయ గోదావరుల్లోను రు. 150 కోట్లు నష్టం వుంటుందని మంత్రి చెప్పారు.

ఆలమూరు తాలూకాలో

తూర్పు గోదావరిజిల్లా ఆలమూరు తాలూకాలో తుపానువల్ల విపరీతమైన నష్టం సంభవించింది. వరి, అరటి, చెరకు, కొబ్బరి తోటలకు విపరీతనష్టం సంభవించింది.

చెరకు, కొబ్బరి తోటలు పడిపోయినవి. కూరగాయల పాదులు, పచ్చిమిరప, బెండ మొక్కలు అసలు రూపం లేకుండా పోయినవి. కంది, చింత రావుమీద వున్నవన్నీ పూతతోసహా రాలిపోయినవి. చింత, నేరేడు, మామిడి చెట్లు వేల సంఖ్యలో విరిగిపోయినవి.

తాలూకా మొత్తం మీద సుమారు 4 వందల పశువులు చనిపోయినవి.

ఒక్క ఆలమూరులో సుమారు 600 ఎకరములు అరటితోట పూర్తిగా ధ్వంసమైంది.

పెంకుటిళ్ళు, మేడలున్నైతం బాగుచేయొచ్చు గాని నివాసయోగ్యం గాదు. అలాంటిస్థితిలో యిక తాటాకిల్ల సంగతి చెప్పనవసరంలేదు.

ఈ తాలూకాలో అరటి తోటలు వేసినవారు ఎక్కువగా కౌలుచేస్తున్నవారే. ఎకరానికి 18 పస్తాల నుండి 22 పస్తాలవరకు సుమారు కౌలు యివ్వాలి. పైగా వేలకొలది అప్పులుచేసి తోటలకు పెట్టుబడులు పెట్టారు. వేల రూపాయల ధరావత్తులు యిచ్చారు.

వెంటనే ప్రభుత్వం అన్నివర్గాల శిస్తులకు రెమిషన్ యివ్వాలి, అలాగ పన్నులకు అప్పులు మంజూరుచేయాలి. ఎలక్ట్రిసిటీ, టెలి కమ్యూనికేషన్లు లేవు కరెంటు దీపాలులేక దొంగలబెడద విపరీతంగా ఉంది.

కలరా మొదలగు అంటువ్యాధులు పోకే ప్రమాదం ఉంది.

పల్లెటూళ్ళలో కార్మికవాడలలో చౌకధరల దుకాణాలద్వారా బియ్యం అమ్మాలి.

రామచంద్రపురంలో మంత్రుల పర్యటన

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురంలో మంత్రులు శ్రీ తోట రామస్వామి, శ్రీ ఆర్. రామలింగరాజు పర్యటనను పురస్కరించుకుని పట్టణ తుపాను బాధితుల సహాయ కమిటీ తరపున తుపాను బాధితులకు సహాయం అర్థించి మెమోరాండం సమర్పించారు.

పట్టణంలో యిండ్లు కూలిపోయినందున రు 10 లక్షల నష్టం వుంటుందనీ, సుమారు 60 శాతం వరి ఎండి, 70 శాతం చెరకు, 35 శాతం అరటి తోటలు నాశనమయినట్లు ఆ మెమోరాండంలో తెలిపారు.

పెద్దాపురం తాలూకాలో

తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురం పట్టణంలో 320 యిల్లు పూర్తిగా కూలిపోయాయి ఒక్కొక్క యింటికి రు. 50/-లు నష్టపరిహారం యిచ్చేందుకు దాతలు తయారు చేస్తున్నారు. ఇంతవరకు పట్టణంలో విద్యుత్తు లేదు.

పెద్దాపురం తాలూకా రాజమహేంద్రి పట్టణంలో ఒక యింటి గోడ కూలి ఆ యింటి యజమాని, ఆయన భార్య యిద్దరూ మరణించారు. రంగంపేట పంచాయితీ పరిధిలో కంది, చెరకు, వరినంగులు పూర్తిగా నాశనమయ్యాయి. గొల్లలగుంటలో మొత్తం 100 గొర్రెలు చనిపోయాయి. సమితి ఏర్పడక కొబ్బరిచెట్లు పడిపోయి, నీటమునిగి ఉన్నాయి. నక్కలంకలాన. అరటి, పసుపు తోటలు నేలమట్టమయ్యాయి. కొబ్బరితోటలలో సుమారు 60 వంకుడు చెట్లు పడిపోయాయి. మిగతా చెట్ల మొవ్వులు విరిగిపోయాయి కొబ్బరితోటలు వచ్చే రి. 6 సంవత్సరముల వరకు కోతకొవని రైతులు భయపడుచున్నారు.

పరిచేలన్నీ పడిపోయి, నీట మునిగి ఉన్నాయి. నక్కలంకలాన, అరటి మున్నగు ముఖ్యపంటలవల్ల వరదనీటిలో వేలాది ఎకరములు పనిపెట్టక ముణిగి ఉన్నాయి. రహదార్లన్నీ బందయ్యాయి.

ఇండ్లు పోయినవారికి ధనరూపంగానూ, కలపరూపంగానూ సహాయపడాలి. చేతివృత్తిదార్లకు పనిముట్లు కొనుక్కొనే నిమిత్తం ఆర్థికంగా తోడ్పడాలి.

రైతులకు పన్నుల రెమిషను ప్రకటించాలి. దాన్యాగారు చేసుకొనుటకు యీ పిర్యాలో గ్రామాన్నిటికి అనుమతి యివ్వాలి. ఉచితంగానే తక్షణము నష్టములు నష్టపరిచేయాలి. నష్టపడ్డ రైతాంగానికి దీర్ఘకాలపు వడ్డీలేని అప్పులను మంజూరు చేయవలసినదిగా ఆవంట పిర్యా రైతు సంఘ నాయకుడు శ్రీ, నెక్కంటి వెంకట జనార్దనరావు విజ్ఞప్తి చేశారు.

నాల్లవతరగతి ఉద్యోగుల బాధలు

పశ్చిమగోదావరిజిల్లా తణుకు, భీమవరం జాడేశ్వరిగూడెం, నరసాపురం, ఏలూరు, చింతలపూడి, పోలవరం, కొవ్వూరు మొదలగు పట్టణాలలో తుపాను మూలంగా ఉండేందుకు యిస్తలేక చెట్లక్రింద, నడకలలో నివసించుతూ అనేక యాతనలు గురవుతున్నారు. జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం వారియిళ్ళకువెళ్ళి వారిని పరామర్శ చేస్తున్నారు.

నాల్గవతరగతి ఉద్యోగులందరికీ రు.50/లు ఉచితంగా యివ్వాలనీ, ఒక నెలజీతం అడ్వాన్సుగా యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

భీమవరం తాలూకా

ఆకివీడుకు ముఖ్యమంత్రిరాక

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తాలూకాలో ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటన సందర్భంగా ఆకివీడులో వరద జరిగింది.

భీమవరం తాలూకాలో 60 మంది మరణించినట్లు, 25 వేల యిళ్ళు కూలిపోయాయని మరో 25 వేల యిళ్ళు దెబ్బతిన్నాయనీ, యింటికి రు 150 లు నష్టమూ అందజేయాలనీ ఆ మెమోరాండం వర్గ జనసంఘ సభ్యులు శ్రీ సోమేశ్వరరావు సమర్పించిన మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు.

ఇళ్ళు నష్టపోయిన వారికి, వంటలు పోయిన వారికి దుస్తులు యివ్వవలసిందిగా కోరాడు. తాలూకాలో సుమారు 125 వేల ఎకరాల భూమిలో పంటలు నాశనమయినవనీ, కిస్తు రిమిషన్ యివ్వి రైతాంగానికి అప్పులు యివ్వాలనీ కోరాడు.

ఈవందర్భంగా భీమవరం, అత్తమూరు, వందిపల్లెగూడెం, చెరుకువాడ, విప్పర్రు కోడేరు, వీరవాసరం పంచాయతీ సమితులు ప్రజలు ముఖ్యమంత్రికి మెమోరాండాలు యిచ్చారు. భీమవరం నియోజకవర్గ యు.యస్.ఏ. శ్రీ భూపతిరాజు విజయసూర్యరాజు శ్రీ కలిదిండి విజయ సన్నింహరాజు (ఎం. ఎల్. ఎ.) శ్రీ ఎస్. ఎన్. తిమ్మరాజు (ఆకివీడు సమితి అధ్యక్షులు) ప్రసంగించారు.

భీమవరం తాలూకా కమ్యూనిస్టు సమితి, పట్టణ సమితి కార్యదర్శులు మెమోరాండం సమర్పించారు.

కొల్లేరు అసెంబ్లీ బంజర్లకు పట్టాలు యివ్వాలనీ, అగ్రిమెంటు క్షత్రియులకు పనిముట్లు కొనుగోలుకు సహాయం చెయ్యాలనీ యింకా పలుకోర్కెలు తెలిపారు.

ముఖ్యమంత్రి పరిశీలన సమావేశం యివ్వక పోవడంతో ప్రజలు పూర్తి విముఖత్వం ప్రకటించారు.

వీరవాసరంలో

భీమవరం తాలూకా వీరవాసరంలో సుమారు 2500 యిళ్ళు కూలిపోయాయి 75 ఎకరాలు దెబ్బతిన్నాయి ఒక్కడు చనిపోయాడు. ఆస్తి నష్టం సుమారు రు. 45 లక్షలు వుంటుందని అంచనా వేస్తున్నారు. తక్షణ సహాయం అందించవలసిందిగా గ్రామ యువజనసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

భీమవరం పురపాలక సంఘ తీర్మానం

తుపానువల్ల నష్టపోయిన వారికి సత్వరం సహాయం అందించాలనీ, తుపానులో యిళ్ళు కోల్పోయినవారుప్లానులతో నిమిత్తంలేకుండా యిళ్ళు కట్టుకొన వచ్చుననీ, పట్టణంలో అంటువ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని తీర్మానించారు. కౌన్సిల్ సమావేశం ఈ నెల 12 న జరిగింది.

50 టన్నుల సిమెంటు ధ్వంసం

స్థానిక మోటర్ సన్ సైప్లు కంపెనీ గోడౌన్ రేకులు ఎగిరిపోయి సుమారు 50 టన్నుల సిమెంటు తడిసి ముద్దయిపోయింది.

మిషనరీలుకూడా ధ్వంసం అయినాయి. సుమారు రు. 50 వేలు నష్టం సంభవించింది.

వీరవాసరం యువజన సంఘ విజ్ఞప్తి

తుపాను బాధితులకు అన్ని విధాలా సత్వర సహాయం అందజేసి ఆదుకోవలసిందిగా భీమవరం తాలూకా వీరవాసరం పట్టణ యువజన సంఘం విజ్ఞప్తి చేసింది.

చేనేత పారిశ్రామికుల సహాయార్థై విజ్ఞప్తి

ఇటీవల సంభవించిన తుపాను బీభత్సంలో నర్సాపురం చేనేత కార్మికులు యిళ్లు వస్త్రాలతోబాటు తమ సామానులను కూడా పోగొట్టుకున్నారు. వారికి పని చేసేమన్నా పనిముట్లు లేవు. అందుచేత ప్రత్యేకించి నర్సాపురం చేనేత కార్మికులకు కనీసం రు. 10 వేలైనా ప్రభుత్వం తక్షణ సహాయం అందజేసి ఆదుకోవాలని నర్సాపురం మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నిమ్మం వీరకోటయ్య విజ్ఞప్తి చేశారు.

టెలిఫోన్ లైన్‌మెన్‌పై దౌర్జన్యం

గూడూరు తాలూకా విద్యానగర్‌లో

గూడూరు, నవంబరు 17

నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా విద్యానగర్ అర్బన్ అండ్ రైస్సు కాలేజి కార్యనిర్వాహులలో ఒకరైన శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి నవంబరు 10 వ తేదీన టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ లైన్‌మెన్, శ్రీ యం.వి. రామకృష్ణను జీపులో ఎక్కించుకొనిపోయి తన ఇంటిలో ట్రోపి బందబూరుకు కిట్టుతూ తీవ్రంగా కొట్టడం జరిగింది.

దెబ్బలతిన్న శ్రీ రామకృష్ణ కోట ఎక్స్ఛేంజి ఆఫీసు వద్దకు వచ్చి, జిల్లా అధికారులకు, శ్రీ జనార్దనరెడ్డి దౌర్జన్యం దుర్యలను గురించి తెలియజేసుకొన్నాడు.

జిల్లా పోలీసు అధికారి కోట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు తెలియజేసారు. అందుమీద కోటపోలీసువారు, శ్రీ జనార్దనరెడ్డిని అరెస్టు చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కాని శ్రీ జనార్దనరెడ్డి కనిపించడం లేదు.

టెలిఫోను కనెక్షన్ సందర్భంలో, శ్రీ జనార్దనరెడ్డి కుటుంబం వాళ్ళకు లైన్‌మెన్‌కి జరిగిన సంఘర్షణల సందర్భంగా శ్రీ జనార్దనరెడ్డి అనవసరంగా కోపం తెచ్చుకొని, లైన్‌మెన్‌ను కొట్టినందులకు, చుట్టుప్రక్కల గ్రామస్తులు తీవ్రంగా అసహ్యించుకోవడం జరుగుతున్నది.

దౌర్జన్యం జరిపిన శ్రీ జనార్దనరెడ్డి పట్ల భద్రుడు విమోచకవర్గానికి పోటీచేయనున్నాడు.

భీమవరం స్టేట్ బ్యాంక్ ఏజంటుకు వీడ్కోలు సభ

భీమవరం, నవంబరు 17

భీమవరం స్టేట్‌బ్యాంకు ఏజెంటు శివరామకృష్ణను వాడిపల్లునుండి బదిలీకి వీడ్కోలునన్నాడం జరిగింది. సభకు శ్రీ మానేపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కొత్తగా వచ్చిన ఏజెంటు శ్రీ బ్రహ్మలింగంగారికి స్వాగతం చెప్పుతూ టి పార్టీ ఇచ్చినారు. సభలో శ్రీ నర్సింహారావు మాట్లాడినారు. స్టేట్ బ్యాంకు ఏజెంటు శివరామ కృష్ణ తమకు చేసిన సన్మానానికి ఉచితరీతిని సమాధానం ఇచ్చినారు.

పార్లమెంటులో వివిధ పార్టీల బలాబలాలు

న్యూఢిల్లీ, నవంబరు 18

గత పార్లమెంటు సమావేశకాలంలో పార్లమెంటులో వివిధ పార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

కాంగ్రెసు పార్టీలోని రెండు వర్గాలలో సభ్యుల సంఖ్య ఎంతవున్నది అర్థంగా తెలియదు.

లోక్‌సభ

స్వతంత్ర	42
జనసంఘ్	31
డి. యం. కె.	25
కమ్యూనిస్టు	24
మార్క్సిస్టుపార్టీ	19
ఏ. యస్. పి.	17
యస్. యస్. పి.	17
పి. కె. డి.	11
ఇండిపెండెంట్లు	50

రాజ్యసభ

స్వతంత్ర	13
జనసంఘ్	10
యస్. యస్. పి.	9
కమ్యూనిస్టు	9
మార్క్సిస్టు	6
ఏ యస్ పి.	5
డి. యం. కె.	5
ముస్లింలీగ్	3
పి. కె. డి.	3
అకాలిదళ్	3
రిపబ్లికన్	2
నామినేటెడ్	6
ఇండిపెండెంట్లు	7
నామినేటెడ్	11

ఒకటి ఖాళీగున్నది.

వెంకటగిరి విశ్వోదయ కళాశాల ఉత్సవాలు

వెంకటగిరి, నవంబరు 17

"యువకులలో అశాంతికి బాధ్యత పెద్దలదే" అని నెల్లూరు జిల్లా వెంకటగిరి విశ్వోదయ కళాశాల సాంస్కృతిక ఉత్సవాలలో పలువురు వక్తలు పేర్కొన్నారు.

స్థానిక విశ్వోదయ కళాశాలలో ఈ నెల 4, 5, 6. తేదీలలో కళాశాల లలితకళా సమితి ఆధ్వర్యాన ద్వితీయ సాంస్కృతి కోత్సవాలు జరిగాయి.

ఈ సందర్భంలో ఒక సభకు రసజ్ఞుడు కె. రామలక్ష్మి అధ్యక్షత వహించారు.

ప్రసిద్ధ కవిన చిత్ర నటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంలో కళాశాల విశ్వోన్నతి శ్రీ గుమ్మడి ఆవిష్కరించారు.

తొలుత అతిథులకు లలిత కళా సమితి అధ్యక్షులు శ్రీ ఎ. యస్. కృష్ణారావు స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ తలపతి రావు సరిదిన వాక్యాలు చెప్పారు.

మరుసటి రోజు సభకు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. సినిమా దర్శకుడు శ్రీ సి. యస్. రావు ప్రసంగించారు.

ఈ సాంస్కృతి కోత్సవాల సందర్భంగా విశ్వోదయ కళాశాల లలిత కళా సమితి వారు నెల్లూరు జిల్లాలోని ఉన్నత విద్యా సంస్థల విద్యార్థులకు లలిత సంగీతపు పాటల పోటీని, వెంకటగిరి తాలూకాలోని ఉన్నత విద్యా సంస్థల విద్యార్థులకు ఏకాంక నాటికల పోటీలు నిర్వహించారు.

పాఠశాలలు

సుందర పట్టణ ప్రజల దుర వస్థ

మహాశయా,

ఖమ్మం జిల్లా. మధిర తాలూకా కేంద్రమైన మధిర పట్టణంలో సుమారు 10 వేల మంది ప్రజలు నివసిస్తూ వున్నారు. వీరితో పాటుగా ప్రతి నిత్యం పట్టణానికి వ్యాపార రీత్యా, కోర్టు పనులకోసం వచ్చే పోయే ప్రజలు వేలాదిగా వుంటారు. హైదరాబాద్ మున్సిపల్ చట్టం అమల్లో వున్న సందర్భంలో యీ పట్టణంలో టౌన్ మున్సిపల్ కమిటీ ఏర్పడింది. ఇటీవలి కాలంలో యీ పట్టణం మార్పు చరితంగా దీన్ని మేజరు పంచాయితీగా మార్చడం జరిగింది. ఈ పంచాయితీకి ప్రతిసం త్సరం 50-60 వేల రూపాయలవరకు ఆదాయం వుంటుంది. ఈ పట్టణంలో సెకండరీ బేసిక్ ట్రైనింగ్ స్కూలు, జూనియర్ వండిట్స్ కాలేజీ, రెండు హైస్కూళ్లు, కొన్ని ప్రాథమిక పాఠశాలలు, తహసీల్దారు, కోర్టు, ఇతర ప్రముఖ ఆఫీసులు, ప్రయివేటు వ్యాపారాలతో ఖమ్మం, విజయవాడ పట్టణాలమధ్య ముఖ్యమైన సెంటరుగా అభివృద్ధి చెందుతున్న పట్టణమిది. ఇప్పుడు పరిశీలిస్తున్న పంచాయితీ పాలకులు పట్టణ పారిశుద్ధ్యం విషయంలోగాని, రహదార్ల విషయంగాని, మంచినీటి సరఫరా విషయంలోగాని అవలంబిస్తున్న అవకతవక విధానం పరిశీలించగా పట్టణంలో నివసిస్తూన్న ప్రజలు ఎన్నో దుర్భర స్థితులు పడుతున్నారు.

ఈ పట్టణంలో ఏ రోడ్డు చూచినప్పటికీ అధ్వాన్నంగానే వున్నది. వ్యాపార కేంద్రమైన మెయిన్‌బజారు రోడ్డుకూడా చాలాకాలం నాటిదై, గుండి సక్రమంగా అమరాయిసీ లేకుండా వున్నది. ముత్యాలమ్మరోడ్డు, బుర్జు బుక్కలవారి రోడ్డు, 8 వ వార్డు రోడ్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వున్నది.

దీనికి తోడుగా ఈ సంవత్సరం మేనెలలో సంభవించిన తుపాన్ ఫలితంగా ప్రక్కనేవున్న ఏటివరద ప్రవాహంవల్ల పట్టణంలోని అనేక రోడ్లు కొట్టుకొనిపోయి గోతులుపడి నడవడానికి యోగ్యంకాకుండా అయిపోయాయి.

ఇలాంటి రోడ్లను కాంట్రాక్టర్లకు యివ్వడం, ఏటా బట్టబయల్లో డబ్బు కాజేయడం పరిపాటైపోయింది. పంచాయితీ డబ్బును పాలకులు, కంట్రాక్టర్లు కలసి దుర్వినియోగం చేస్తున్నారు.

అలాగే నెడ కాలువలు లేక మురుగు నీరు యావత్తూ రోడ్లపైననే ప్రవహించడం, రోడ్లు గోతులుపడి ప్రజల ఆరోగ్యాలు చెడిపోయే ప్రమాదం ఎర్పడింది.

మంచినీటి సమస్య

ఈ పట్టణానికి అనాదిగా మంచినీటి కొరత తీవ్రంగా వున్నది. ఇప్పుడు బావులు త్రవ్వడం చాలా కష్టంతో కూడుకున్న పని. అనేక వ్యయప్రయాసలకోర్చి చాలా లోతుగా బావులు త్రవ్వినప్పటికీ వేసవి కాలం వచ్చేసరికి బావుల్లో నీరు ఎండిపోతుంది.

ప్రజలు గావించిన ఆందోళన ఫలితంగా ప్రభుత్వం గుర్తించి మంచినీటి సరఫరా కోసం ప్రత్యేకంగా డబ్బు మంజూరుచేసి బావులు త్రవ్వించి పట్టణంలో నీటి కుళాయిలను ఏర్పాటుచేసింది. కాని ఈవేసవి కరవుదంలో తాబేటి నడకవల్ల సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రజలు అనుభవించలేక పోతున్నారు.

ఇప్పుడు కూరగాయల మార్కెట్టు, మాంసం విక్రయశాలలు ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేశారు. ఈ మార్కెటుకు మెట్లుగాని, కరెంటుగాని, చుట్టు ప్రహరీగాని ఎలాంటి సౌకర్యం లేదు. పట్టణంలో యీ మార్కెటు చాలా అసహ్యంగా వుంటుంది. ఈ ప్రదేశమంతా ప్రజలు పబ్లిక్ పాయిఖానాగా వుపయోగించడంవల్ల దుర్గంధం వ్యాపిస్తూ నిలువ శక్యం గాకుండా వుంటుంది. ఇందుచేత మార్కెటు కొట్లను పాడుపడి తీసుకొనుటకు ఎవ్వరూ ముందుకు రావటంలేదు.

పారిశుద్ధ్యం - మరుగుదొడ్లు

పట్టణ పారిశుద్ధ్యం గురించి పంచాయితీ ఏ మాత్రం శ్రద్ధతీసుకోవడంలేదు. ఎదులను శుభ్రపర్చాలన్నా, చెత్తాచెదారం తొలగించాలన్నా కాలువలు శుభ్రపర్చాలన్నా మున్సిపల్ కార్మికులు లానందున వారాల తరబడి మురిగిపోయి దుర్వాసనలో ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నవి. వీటితో పాటు దోమలదాడి విపరీతంగా పెరిగిపోయింది. పట్టణపారిశుద్ధ్యంకోసం తగినంత మంది సిబ్బందిని నియమించాల్సి వున్నప్పటికీ వారి పాలకులు పట్టించుకోవడం లేదు.

ఇట్లు

ఎలమంచిలి సత్యనారాయణ.

మధిర.

ఎం. ఏ. పరీక్షలు మే మూడవవారంలో నిర్వహించాలి

మహాశయా!

ఆంధ్రవిశ్వవిద్యాలయం వారి ఎం. ఏ. పరీక్షలు ఈనెలకు మే మొదటివారంలో నిర్వహించాలని నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

1969 ప్రిలియస్ పరీక్షలు సెప్టెంబరు 17 న ప్రకటించారు. అప్పటినుంచి పైనలు విద్యార్థులు ఫైనలు పరీక్షలకు తయారవటానికి ఏమి సెలవుకంటె వ్యవధి ఉండదు. అంతే కాదు. ఎం. ఏ. పరీక్షలకు వందలమంది ఉపాధ్యాయులు ప్రయివేటుగా హాజరవుతున్నారు. ఈ ఏడాది స్కూళ్ళన్నీ జూలైలో ప్రారంభించిన కారణంగా మే 10 వ తేదీకి గాని మూయటం కుదరదు. అందువల్ల చాలా స్కూళ్ళ కడపటి పనిదినం పరీక్షల్లో నడుస్తుంది. తత్ఫలితంగా చాలామంది ఉపాధ్యాయులు వేసవి సెలవుల జీతం నష్టపడవలసి వస్తుంది.

మొదటి నుంచి ఉపాధ్యాయులు పట్ల ఉదారంగా ప్రవర్తిస్తూ, వచ్చిన విశ్వవ

డ్రైనేజి సెస్సుబోర్డు ఏర్పాటు: 17 మంది సభ్యులతో

హైదరాబాద్, నవంబరు 16

17 మంది సభ్యులుగల డ్రైనేజీసెస్సు బోర్డు నొకదానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మధ్యతరగతి నీటిపారుదల, వరద నియంత్రణ శాఖ మంత్రి శ్రీ ఆర్. నారపరెడ్డి ఈ బోర్డుకు అధ్యక్షులుగా నియమించబడ్డారు.

ఈ బోర్డులో ఏడుగురు అధికారసభ్యులు. కొమ్మిదిమంది అనధికారసభ్యులు వుంటారు.

1968 నవంబర్నాలు ఆంధ్రప్రదేశ్ డ్రైనేజి చట్టంక్రింద ఈ బోర్డు నిర్మాణం అయింది.

మఖ్యమంత్రి, రెవెన్యూబోర్డులకు చెందిన సభ్యులొకరు, పబ్లిక్ వర్క్సులకు చెందిన వారొకరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల కలెక్టర్లు ఈ సంఘంలో అధికార సభ్యులుగా వుంటారు.

శ్రీమతి డి. ఇందిర, శ్రీయుతులు శ్రీ ఎ. కోటయ్య, అక్కినేని భాస్కరరావు, కె రామానందం, పాండురంగారావు, యస్. వి. పి. మూర్తి, జి. కె కనకేశ్వరరావు, యస్. వి. పి. పట్టాభిరామారావు, కె. ప్రభాకర రావులు అనధికార సభ్యులుగా నియమింపబడ్డారు.

రైతుసంఘ కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విమర్శ

విజయవాడ, నవంబరు 16

డ్రైనేజిసెస్సు బోర్డును కాంగ్రెసుపార్టీ ప్రయోజనాలకొరకు ఏర్పాటు చేసినట్లు విమర్శిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

1968 సం॥ ఆమోదించబడిన డ్రైనేజి సెస్సు చట్టాన్ని అనుసరించి ప్రభుత్వం నియమించవలసిన బోర్డును నేడు 1969 మూడవవారంలో నియమించింది. నేటికైనా చట్టాన్ని నెమరువేసుకొని ఒక బోర్డును నియమించినందుకు ప్రభుత్వాన్ని మెచ్చుకొనవలసిందే.

కాని ప్రభుత్వం ప్రతి చిన్న విషయాన్ని తమ పాలకపార్టీ స్వప్రయోజనాలకు ఎలా గిలయకుంటున్నది. అంతేకాని కనీసం కనీసపక్షం ఎటువంటి ఉద్యమాలకు యావత్ ప్రజానీకపు విశ్వాసాన్ని చూరగొనేటట్లుగానూ, ప్రభుత్వం ఈ బోర్డును నియమించలేదు.

ఈ బోర్డు నిర్వాహక హక్కులు కల్గివున్నది. కొన్ని కోట్ల రూపాయలు ఇమిడివున్న కార్యక్రమాలు అమలు జరిపించుటకు హక్కులు కల్గివున్నది. ఈ పరిస్థితులలో ప్రభుత్వం రాష్ట్రంలో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులనుసభ్యులుగానియమించవలసి వున్నది. కాని అందుకు భిన్నంగా కాంగ్రెసేతరప్రతినిధులకునుండిహాజరు సభ్యులను యెన్నిక చేయవలసి వుండెను. కాని అందుకు భిన్నంగా ప్రభుత్వం ఒకనిర్దిష్ట కాంగ్రెసేతర పార్టీల ప్రతినిధులను మినహాయించితే, మిగిలిన వారంతా కాంగ్రెస్‌పార్టీ సభ్యులతో బోర్డును నియమించింది.

అంతేకాకుండా యీ ముడుగు నీటి పారుదల వనరులకు యెంతో ఆంక్షలను చేస్తూ వచ్చిన ప్రజా సంఘాలను మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘానికి ప్రాతినిధ్యం లేకుండా చేయుట ఏ విధంగా కూడా క్షంతవ్యంకాదు కేవలం పార్టీప్రయోజనాలకై యీబోర్డు నియామకాన్ని వినియోగించుకుంటున్నది. ఇదేవిధంగా యీ బోర్డును నిర్మించితే ప్రజానీకపువిశ్వాసాన్ని పొందలేక అనేక అవస్థలకు దారితీస్తుంది. అందువల్ల యీబోర్డును స్థానభ్రష్టంచేయాలని ప్రజాసంఘాల ప్రతినిధులను ముఖ్యంగా రైతుసంఘ ప్రతినిధులను యీబోర్డు చేర్చుకోవలెనని, లేనియెడల అనేక దుష్పరిణామాలు దారితీస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించుతున్నాను.

రు. $2\frac{1}{2}$ వేలను దోచిన సంఘటన

హైదరాబాద్, నవంబరు 16

పశ్చిమగోదావరిజిల్లా పూళ్ళ - కైకరం గ్రామమధ్య గత బుధవారంనాడు ఇద్దరు దంపతులను కొందరు వ్యక్తులు తీవ్రంగా కొట్టి రు. 2 500 విలువగల నగలను దోచినట్లు రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయానికి అరవ్యంగా అందిన వార్తవల్ల తెలుస్తోంది.

శ్రీ సి. వెంకటేశ్వరరావు. అతని భార్య ఏలూరు వెళ్ళటానికి తాడేపల్లిగూడెం బస్సు స్టాండులో నుంచుని వుండగా ఒక విన్నరాడు డ్రైవరు వచ్చి బస్సు ఛార్జీకే తీసుకెళతానన్నాడు. చిన్న కారులో మరి ముగ్గురు వ్యక్తులు వున్నారు. ఆ దంపతులు అందుకు అంగీకరించి కారు ఎక్కారు. పూళ్ళ, కైకరం గ్రామాల మధ్యలో కారు ఆపి, డ్రైవరుతోసహా ముగ్గురు వ్యక్తులు గూడా ఆ దంపతులను కొట్టి, రు 2 500 విలువగల బంగారు నగలను తీసుకొని పారిపోయారు.

7 గురు యం.పి లకు కాంగ్రెసుపార్లమెంటరీ సభ్యత్వం

న్యూఢిల్లీ, నవంబరు 16

ప్రధాని ఇందిరాగాంధి నాయకత్వంక్రింద వున్న పార్లమెంటరీ పార్టీలో ఇంతవరకు ఏడుగురు సభ్యులను చేర్చుకొనడం జరిగింది.

శ్రీయుతులు స్వామి బ్రహ్మానంద, హెచ్. ఆర్. బదావన్, ప్రొఫెసర్ నిరూలే హవన్, జి.రామచంద్రన్, వి.ఆర్ భాస్కర్, రాధాయణ్‌ప్రసాద్ చౌదరి, అమియకుమార్, అమిన్.

రాష్ట్రపతికి రామ్‌సుభాగ్ లేఖ

న్యూఢిల్లీ, నవంబరు 16

లోక్ సభలో శ్రీమతి గాంధి మెజారిటీ కోల్పోయినందువలన అవసరమయిన చర్య తీసుకొనవలసిందిగా నిండికేట్ ముఠా పార్లమెంటరీ పార్టీ నాయకుడు డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కోరారు.

శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన సమావేశమయిన 60 మంది లోక్‌సభ సభ్యులు 36 మంది రాజ్యసభ సభ్యులు కొత్త ఆఫీసు బేరర్లను ఎన్నుకొన్నారని శ్రీసింగ్ తరలేఖలో తెలియచేశారు. లోక్‌సభలో 65 సీట్లు, రాజ్యసభలో 45 సీట్లు తన గ్రూపుకు కేటాయించవలసిందిగా లోక్‌సభ స్పీకరును రాజ్యసభ అధ్యక్షులను యీరోజు సాయంత్రం కలవమని శ్రీ సింగ్ కోరారు.

60 మంది సభ్యులు సంతకం చేసిన పత్రిని శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్, శ్రీ యస్. యస్. మిశ్రాలతో కలిసి స్పీకర్ ధిల్లాన్‌కు అందచేశారు. అదే విధంగా రాజ్యసభ అధ్యక్షులైన ఉపరాష్ట్రపతి శ్రీ వరాహగిరి 36 సభ్యుల సంతకాలతో మరొక విజ్ఞప్తిపత్రాన్ని అందచేశారు.

ప్రధానికి ఇద్దరు కాంగ్రెసు యం. పి. ల మద్దతు

న్యూఢిల్లీ, నవంబరు 16

ప్రధానమంత్రి శ్రీమతి గాంధి నాయకత్వాన వున్న కాంగ్రెసుపార్టీనే తాము బలపరిస్తామని లోక్‌సభలోని కాంగ్రెసు సభ్యులు శ్రీ దాలగోవిందర్మ, శ్రీ మహారాజ సింగ్‌లు స్పీకరుకు నేడు తెలియచేశారు.

శ్రీ నిజలింగప్ప ఆంధ్రలో జరిగిన సమావేశానికి పోకలైన వీరిద్దరు స్పీకరుకు ఒకలేఖ రాస్తూ డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ సమర్పించిన సభ్యుల జాబితాలో తమ పేర్లు వున్నాయని పేర్కొన్నారు.

పత్రికిపై తమ సంతకాలను తీసుకొనటం జరిగిందని వారు తెలియచేశారు.

కేరళ కాంగ్రెసు సమావేశంలో రగడ

కొచ్చిన్, నవంబరు 16

జాతీయ స్థాయిలో కాంగ్రెసులో వచ్చిన చీలికను గూర్చి చర్చించటానికి ఏర్పాటైన కేరళ జనరల్‌బాడీ సమావేశం తీవ్రమైన ఆరోపణలతో ముగిసింది.

సభ్యులు ఒకరినొకరు తీవ్రంగా తిట్టుకొనటం, బల్లలు గుద్దడం, అవహేళన చేయటం, కేకలువేయటం ఈ సమావేశంలో ముఖ్యభాగంగా నడిచింది.

శ్రీమతి ఇందిరాగాంధీని బలపరుస్తూ కొందరు, నిజలింగప్పను బలపరుస్తూ కొందరు పెద్దగా ఒకరిమీద ఒకరు నినాదాలిచ్చారు. అయితే కేరళ కాంగ్రెసు చీలికోసమనిట్టి స్పష్టంగా ఈ సమావేశంలో కన్పించింది. నిజలింగప్ప అనుచరులైన కేరళ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి జి దాసా, ఇందిరాగాంధి అనుచరులు మాత్రం పార్టీలో ఎలాంటి చీలికలు లేవని ప్రకటించారు.

సమావేశం ముగిసే సందర్భంలో ఎతిరాజు విలేకరులను సమావేశపరచటం జరిగింది. ఢిల్లీలో జరిగే ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరు కాగూడదనటూ శ్రీమతి ఎం. కమలం తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు. సభ్యులు యీవిధంగా సమావేశంలో వివిధ ప్రతిపాదనలు చేయటం వల్లనే సభ్యులు ఆగ్రహానికి లోనయి కుర్చీలు విరగ్గొట్టారని

ఎ. ఐ. టి. యు. సి. 28 వ మహాసభ సన్నాహాలు

2 లక్షల రూపాయల వసూలుకు నిర్ణయం

గుంటూరులో 500 మంది కార్మికులతో జరిగిన సమావేశంలో ఆహ్వాన సంఘం ఏర్పాటు

గుంటూరు, నవంబరు 10

వచ్చే జనవరి 19వ తేదీనుంచి 25 వరకు గుంటూరులో జరుగనున్న అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు 28 వ మహాసభను విజయవంతం చేయుటకు 5 వందలమంది, జిల్లాలోని వివిధ కార్మిక సంఘాల కార్యకర్తలు, పట్టణ ప్రముఖులతో నిన్న ఉదయం 10 గంటలకు ఏ. డి. హాలులో సమావేశం జరిగింది.

ఎ. సి. టి. యు. సి. ఉపాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య అధ్యక్షులుగా ఆహ్వానసంఘాన్ని ఏర్పరచి 2 లక్షల రూపాయల విరాళాలు వసూలు చేయుటకు నిర్ణయించారు. 10 వేల రూపాయల విరాళాలు అప్పటికప్పుడే కొన్ని కార్మిక సంఘాలు వాగ్దానాలు చేశాయి. సుశిక్షితులైన వెయ్యిమంది వాలంటీర్లకు శిక్షణ నిచ్చుటకు నిర్ణయించారు.

1970 జనవరి 19 వ తేదీ నుంచి 25 వరకు గుంటూరులో జరుగనున్న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 28 వ మహాసభను విజయవంతం చేయుటకు, నిన్న ఉదయం 10 గంటలకు ఏ.డి. హాలులో కార్మిక సంఘ కార్యకర్తల, పట్టణ ప్రముఖుల సమావేశం జరిగింది.

ఒక్క గుంటూరు పట్టణం నుంచే కాక జిల్లాలోని వివిధ కార్మిక సంఘ కార్యకర్తలు నాయకులు సుమారు 5 వందలమంది మహాస్వాహంలో సమావేశంలో పాల్గొన్నారు.

ఎ. సి. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ భోళ్ళ భట్ల సత్యనారాయణ, కార్మికనిధి శ్రీ యమ్. మీ. యస్. కవర్డీ, విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశమునకు శ్రీ భోళ్ళభట్ల సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఆహ్వానసంఘం ఏర్పాటు

మహాసభ ఏర్పాట్లను చురుకుగా కొనసాగించుటకు ఆహ్వానసంఘాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ కనపర్తి నాగయ్య
ఉపాధ్యక్షులు: సర్వశ్రీ నడింపల్లి నరసింహారావు, గోళ్ళముడి నారాయణరావు, వి. వి. యన్. దన్, కె. మల్లయ్య లింగం, నాగం నరసింహారావు, బావిలాల విరభద్రరావు, బూరాడ సీతారామయ్య (విజయవాడ) వెల్లంకి సుబ్బారావు (విజయవాడ) బొడ్డు కృపానందం, చుక్కపల్లి శంకరరావు. శ్రీమతి. పి. హెచ్. పార్వతమ్మ.

కార్యదర్శులు: సర్వశ్రీ యమ్. వి. యన్. కవర్డీ, వల్లూరి గంగాధరరావు.

సహాయ కార్యదర్శులు: సర్వశ్రీ గోగినేని సూర్యనారాయణ, గూడవల్లి నాగేశ్వరరావు, తాదర సాంబశివరావు, లోకవాటి లక్ష్మయ్య, ఆర్. యల్. నరసింహారావు, అత్తలూరి సుబ్బారావు, గాజుల నాగయ్య, అబ్రహం, చిమ్మన నాగభూషణం, కె. చెంచయ్య.

కోశాధికారి: శ్రీ డి. వి. అప్పారావు.
సహాయకోశాధికారి: శ్రీ మందపాటి నాగిరెడ్డి.

ప్రతి కార్మికసంఘ అధ్యక్ష, కార్యదర్శులను, ఇతర ప్రముఖులను సమ్మేళనానికు కోఆప్టు చేసుకొనుటకు కమిటీకి అధికారమిస్తూ తీర్మానించారు.

10 వేల రూపాయల వాగ్దానాలు

ఆంధ్రప్రదేశ్ బస్ టి. డి. వర్కర్సు యూనియన్ రు. 3000 లు. ఆంధ్రప్రదేశ్ బీ. బి. టి. సి. లేబర్ యూనియన్ రు. 2000 లు. జూట్‌మిల్ వర్కర్సు యూనియన్ రు. 1000 లు. హేమంతా జుట్టు మిల్లు కార్మిక సంఘం రు 1000 లు. పట్టణ మున్సిపల్ వర్కర్సు యూనియన్ రు. 1000 లు. ఆంధ్రప్రదేశ్ గోల్డెన్ టుబాకో వర్కర్సు అండ్ స్టాఫ్ యూనియన్ రు. 500 లు. యన్. టి. సి లేబర్ యూనియన్ రు. 500 లు. సిటీ హోటల్ వర్కర్సు యూనియన్ రు. 116 లు మహాసభ నిర్వహణకు విరాళాల విత్తుటకు సమావేశం లోనే వాగ్దానాలు చేశారు. ఇంకా పట్టణ పుగాకు కార్మిక సంఘం మున్నగు అనేక కార్మికసంఘాలు పెద్ద మొత్తాలు విరాళాల విత్తుటకు సమావేశాలు జరిపి నిర్ణయించనున్నాయి.

ఆహ్వాన సంఘం మహాసభ నిర్వహణకు 2 లక్షల రూపాయలు విరాళాలు చేకరించుటకు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు వివిధ ఉపసంఘాలను నియమించాలని విరాళాలు, వాలంటీర్ల దళాల నిర్మాణం, బడ్జెట్, నావిగేటర్, సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణలో ఉపసంఘాలను నియమించారు.

సమావేశ ప్రారంభంలో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు కీ॥ శే॥ దత్తా మెహరుద్దీన్, ఏ. సి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి కీ॥శే॥ శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి, ఆర్. టి. సి. కార్మిక నాయకులు కీ॥ శే॥ కె. సుధాకరరావుగారల అకాల మరణాలకు గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ 2 నిముషాలు లేచి నిలబడి మౌనం పాటించారు.

సమావేశకర్త, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మధ్య జరిగిన పేమన్ లేబర్ విభేదాలను వివరిస్తూ కీ॥ శే॥ లాలా లజపతిరాయ్, నెహ్రూ, ప్రస్తుత రాష్ట్రపతి భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 28 వ మహాసభను విజయవంతం చేయుటకు, ఈ సంస్థకు నాయకత్వం వహించారని, నిన్న ఉదయం 10 గంటలకు ఏ.డి. హాలులో ఇస్క్రా సి. ఏ. బి. సి సి. మున్నగు జాతీయ మహాసభలు గుంటూరు పట్టణంలో జరిగాయని, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభ గుంటూరులో జరగటం ఈ పట్టణానికి ఎనలేని గౌరవ ప్రతిష్ఠనను చేకూర్చుతుందని, మహాసభను విజయవంతం చేయుటకు జిల్లాలోని వివిధ కార్మిక సంఘాల కార్యకర్తలు, ప్రముఖుల కార్మిక సంఘాల శ్రేయోభిలాషులు ముందుకు వచ్చి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ భోళ్ళభట్ల సత్యనారాయణ మహాసభ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ఆత్యంత ఆదుర్తాతనైన ఇంజనీరింగు పరిశ్రమల కార్మికులనుండి, మున్సిపల్ కార్మికుల వరకూ వివిధ కార్మిక సంఘాల నుండి 4 వేలమంది ప్రతినిధులు దేశం నలుమూలలనుండి ప్రతినిధులుగా మహాసభలో పాల్గొంటారని, విదేశాలనుండి 40 మంది సౌహార్ద ప్రతినిధులుసైతం రానున్నారని, మహాసభ నిర్వహణకు లక్ష ఎనభై వేల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని వివరించారు.

ఈ మహాసభలో భారత కార్మికవర్గం అనుసరించాల్సిన రాజకీయ నినాదాలు, కార్మికుల హక్కుల సాధనకు కార్మికులు నిర్వహించాల్సిన పాత్ర రూపొందించి ఆచరణలో, మహాసభ విజయవంతం చేయుటకు ప్రతి కార్మిక సంఘం, ప్రతి కార్మికుడు ధన సహకారం ఇతర సహకారాలతో ముందుకు వచ్చి త్యాగం ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికాంధ్రదినపత్రిక ప్రధానసంపాదకులు శ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణ, కార్మికవర్గ దాస్యతను వివరిస్తూ 22 సంవత్సరాల కాంగ్రెసు ఎదుట లేని సవాళ్ళతో కార్మికులు, రైతులు, ఇతర ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, దేశాభివృద్ధికి రోజురోజుకు 4 వ సంవత్సర ప్రణాళికను రూపొందించలేని సంక్షోభంలో కాంగ్రెసు ప్రభుత్వాలున్నవని వివరించారు.

సమరశీల చరిత్రను గలిగిన భారత కార్మికవర్గ పాత్రను వివరించారు 1908 తిలక్ అరెస్టునిరసనగా సార్వత్రికసమ్మెను, బొంబాయి బట్టలమిల్లు కార్మికుల అనేక రాజకీయ పోరాటాలను నిర్వహించి ఉజ్వల చరిత్రను సృష్టించారనీ, మహారాష్ట్రలో శివసేన ప్రాంతీయ విభేదాలు సృష్టించి, కార్మికవర్గ ఐక్యత చెరగొట్ట జూచారనీ విశాలాంధ్రలో ఆంధ్ర తెలంగాణా వాదాన్ని లేవనెత్తి రాష్ట్రవిభజనకోసం సమైక్యమౌతున్న కార్మికవర్గాన్ని చిన్నాభిన్నం చేయజూచారనీ మహాత్మా గాంధీ ఆదర్శాలపై మొదట నిర్మించబడి తమకంటే ఎ. ఐ. టి. యు. సి. నాయకత్వాన పోరాట చరిత్రను సృష్టించుకున్న గుజరాత్‌లోని అహమ్మదాబాద్‌లో మత కలహాలు రేపి 4 వేల మంది ఒకరి గొంతు ఒకరు నరుక్కొనే విధేయాలు సృష్టించి, అభివృద్ధి నిరోధక మితవాద మతవాద శక్తులు శత్రువైన కార్మిక ఐక్యతను భగ్నంచేయ జూచారనీ శ్రీ శ్రీకృష్ణ ఉద్ఘాటించారు.

బ్యాంకుల జాతీయకరణ రాష్ట్రపతిఎన్నిక లలో శ్రీ గిరి విజయాన్ని సాధించిన కార్మిక వర్గ తదితర ప్రజాతంత్ర అభివృద్ధికర శక్తులు దేశంలో నూతనోత్సాహాన్ని కలిగించాయంటూ దేశం అతివాద ప్రజాతంత్ర శక్తులుగానూ, మితవాద అభివృద్ధినిరోధక శక్తులుగానూ రెండుగా విభజన ప్రారంభమయిందని చెప్పారు. మత, కుల, ప్రాంతీయ దురభిమానాలను ఎదుర్కొగలిగిన సుశిక్షితులైన కార్యకర్తలను రూపొందించుకొని, దేశ సమైక్యతను కాపాడుకొనుటకు ప్రగతిశీల ప్రధాన దేశ పురోగతిని సాధించుటకు కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. అతివాద ప్రజాతంత్రశక్తులను సమీకరించుటలోధారత కార్మికులు ముందుండి నాయకత్వం వహించాలి న దారి తాత్కాలికదాస్యతను నిర్వహించుటకు ఈ మహాసభ ఉత్తేజకరమైన కార్యక్రమాన్ని రూపొందిస్తుందని శ్రీ శ్రీకృష్ణ ఉద్ఘాటించారు.

ఎ. సి. టి. యు. సి. కార్యదర్శి శ్రీ యమ్. వి. యన్ కవర్డీ మాట్లాడుతూ కార్మికవర్గాన్ని ఐక్యపరచాల్సిన కార్మికసంఘాలు అనేక కార్మికసంఘాలు పెద్ద మొత్తాలు విరాళాల విత్తుటకు సమావేశాలు జరిపి నిర్ణయించనున్నాయి.

ఆహ్వాన సంఘం మహాసభ నిర్వహణకు 2 లక్షల రూపాయలు విరాళాలు చేకరించుటకు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు వివిధ ఉపసంఘాలను నియమించాలని విరాళాలు, వాలంటీర్ల దళాల నిర్మాణం, బడ్జెట్, నావిగేటర్, సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణలో ఉపసంఘాలను నియమించారు.

సమావేశ ప్రారంభంలో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు కీ॥ శే॥ దత్తా మెహరుద్దీన్, ఏ. సి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి కీ॥శే॥ శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి, ఆర్. టి. సి. కార్మిక నాయకులు కీ॥ శే॥ కె. సుధాకరరావుగారల అకాల మరణాలకు గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ 2 నిముషాలు లేచి నిలబడి మౌనం పాటించారు.

సమావేశకర్త, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మధ్య జరిగిన పేమన్ లేబర్ విభేదాలను వివరిస్తూ కీ॥ శే॥ లాలా లజపతిరాయ్, నెహ్రూ, ప్రస్తుత రాష్ట్రపతి భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 28 వ మహాసభను విజయవంతం చేయుటకు, ఈ సంస్థకు నాయకత్వం వహించారని, నిన్న ఉదయం 10 గంటలకు ఏ.డి. హాలులో కార్మిక సంఘ కార్యకర్తల, పట్టణ ప్రముఖుల సమావేశం జరిగింది.

కార్మికవర్గ ఐక్యత చెరగొట్ట జూచారనీ విశాలాంధ్రలో ఆంధ్ర తెలంగాణా వాదాన్ని లేవనెత్తి రాష్ట్రవిభజనకోసం సమైక్యమౌతున్న కార్మికవర్గాన్ని చిన్నాభిన్నం చేయజూచారనీ మహాత్మా గాంధీ ఆదర్శాలపై మొదట నిర్మించబడి తమకంటే ఎ. ఐ. టి. యు. సి. నాయకత్వాన పోరాట చరిత్రను సృష్టించుకున్న గుజరాత్‌లోని అహమ్మదాబాద్‌లో మత కలహాలు రేపి 4 వేల మంది ఒకరి గొంతు ఒకరు నరుక్కొనే విధేయాలు సృష్టించి, అభివృద్ధి నిరోధక మితవాద మతవాద శక్తులు శత్రువైన కార్మిక ఐక్యతను భగ్నంచేయ జూచారనీ శ్రీ శ్రీకృష్ణ ఉద్ఘాటించారు.

బ్యాంకుల జాతీయకరణ రాష్ట్రపతిఎన్నిక లలో శ్రీ గిరి విజయాన్ని సాధించిన కార్మిక వర్గ తదితర ప్రజాతంత్ర అభివృద్ధికర శక్తులు దేశంలో నూతనోత్సాహాన్ని కలిగించాయంటూ దేశం అతివాద ప్రజాతంత్ర శక్తులుగానూ, మితవాద అభివృద్ధినిరోధక శక్తులుగానూ రెండుగా విభజన ప్రారంభమయిందని చెప్పారు. మత, కుల, ప్రాంతీయ దురభిమానాలను ఎదుర్కొగలిగిన సుశిక్షితులైన కార్యకర్తలను రూపొందించుకొని, దేశ సమైక్యతను కాపాడుకొనుటకు ప్రగతిశీల ప్రధాన దేశ పురోగతిని సాధించుటకు కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. అతివాద ప్రజాతంత్రశక్తులను సమీకరించుటలోధారత కార్మికులు ముందుండి నాయకత్వం వహించాల్సిన దారి తాత్కాలికదాస్యతను నిర్వహించుటకు ఈ మహాసభ ఉత్తేజకరమైన కార్యక్రమాన్ని రూపొందిస్తుందని శ్రీ శ్రీకృష్ణ ఉద్ఘాటించారు.

ఎ. సి. టి. యు. సి. కార్యదర్శి శ్రీ యమ్. వి. యన్ కవర్డీ మాట్లాడుతూ కార్మికవర్గాన్ని ఐక్యపరచాల్సిన కార్మికసంఘాలు అనేక కార్మికసంఘాలు పెద్ద మొత్తాలు విరాళాల విత్తుటకు సమావేశాలు జరిపి నిర్ణయించనున్నాయి. ఈ సభ